# సమర్థ సద్గురు

ఆధ్యాత్మిక మాసపత్రిక

వెల : రూ. 10.00

ఆగష్టు 2023



## శ్రీ మాతాజీ వారి చికాగో (అమెరికా) పర్యటన దృశ్యములు



భక్తులు
శ్రీ ప్రదీప్ గారి
గృహమునకు



శ్రీ దత్తపీఠం నందు
శ్రీ మాతాజీవారిచే
సత్సంగము



భక్తులతో
శ్రీ మాతాజీ



సెయింట్ లూయిస్‌లోని
శ్రీ కులశేఖర ప్రసాదు గారి
గృహమున

# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా
ఫోన్ (0863) 2293645, 2293206.
web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

**సంపాదక వర్గము**
మిస్. పి. ఇందిరాదేవి
డా॥ యమ్. స్వర్ణముఖి
సి.వి. రమణ బాబు
పి.యస్.ఆర్.కె. ప్రసాద్
కె. మురళీ మోహన వర్మ

సంపుటి 42 సంచిక 12
పేజీలు 44
ఆగస్ట్ 2023

5సం॥ల చందా రూ. 500
2సం॥ల చందా రూ. 240
సంవత్సర చందా రూ. 120
విడిప్రతి వెల...... రూ. 10

**బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ , A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా**
**మేనేజరు**
**సమర్థ సద్గురు మాగజైన్**
**శ్రీకాళీగార్డెన్స్ – 522508, నంబూరు**
**గుంటూరు జిల్లా**

Printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor PALURI SIVA RAMA KALI PRASAD

**ఈ సంచికలో** ............................. ....... **పేజీ**

దాశరథీ శతకము ............................ ..........4
శ్రీబాబూజీ ఉవాచ........................................ 5
అమ్మమాట.................................... ............ 7
దైవం మానుష రూపేణ............................ 10
అగస్త్య హృదయం ....................... ..............12
తొందరపాటు.......... ................................... 14
సంసారపంకనిర్మగ్న సముద్ధరణ పండితా..............17
కాకి-ఖాకీ ...........................................................19
అహంకారం ........... ................. .................. 21
గోరక్షనాధ్ ..... .. ........................... ...............25
శ్రద్ధాంజలి .......................................... ..............27
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు .....................29
మనశ్శతకము ...............................................30
నిరీక్షణ ..............................................................31
కర్మయోగ రహస్యం........................................33
విభూతి మహిమ ..............................., .......35
గురువు వెంట వుంటే ......... ......................36
సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39
విష్ణు కథలు ....... ........................... ..................41

## దాశరథీ శతకము - భద్రాచల రామదాసు

37) జుర్రెదమీక థామృతము జుర్రెదమీపదకంజతో యమున్
జుర్రెద రామనామమున జొబ్బిల్లుచున్న సుధారసంబు నే
జుర్రెద జుఱ్ఱుజుఱ్ఱున రుచుల్ గనువారిపదంబు గూర్పవే
తుఱ్ఱులతోడి పొత్తిడక దాశరథీ! కరుణాపయోనిధీ!



భావం - మీ కథామృతమును మీ పాదపద్మములను జుఱ్ఱుకొందును. రామనామములో కారుచున్న అమృతరసమును జుర్రెదను. అందలి రుచుల నెరిగినవారి స్థానమిమ్ము. దుర్మార్గుల స్నేహ మొసగకుము దాశరథీ! కరుణాపయోనిధీ!

*అజ్ఞానమనే జిడ్డు ఎలా వదులుతుంది?
*ఏమి చేస్తే గురురుణం తీరుతుంది?
*ఆదినారాయణ శాస్త్రిగారు ఉద్యోగానికి వెళ్ళకపోయినా జీతం ఎలా వచ్చింది?
*నరకకూపం స్వర్గంగా ఎలా మారింది?
*ఆకలితో ఉన్న పసిపిల్లవానికి దేవుడు ఏ రూపంలో ఆహారాన్ని అందించాడు?
*సన్యాసానికి ఎవరి అనుమతి తప్పనిసరి?
*భస్మంనుండి పుట్టిన మహాత్ములు ఎవరు?
*నిజమైన గురుభక్తుడు సర్వేసర్వత్రా దేనిని దర్శిస్తాడు?
*ఆశ్రమవాసం ద్వారా ఎటువంటి గుణాలు పెంపొందుతాయి?
*ఎటువంటి వారి మనస్సులో స్నేహితులు విషబీజాలు నాటుతారు?

*సమాధానాలు లోపలి పేజీలలో............................*

# శ్రీ బాబూజీ ఉవాచ

- కీ.శే. పరాశర ప్రసాద్

4-8-1981

ఈ రోజు ప్రార్థన అయిన తర్వాత శ్రీబాబు దర్శనము ఇచ్చారు. శ్రీబాబు మాట్లాడుతూ, "మనము రోజూ ఇలా కలుసుకుంటున్నాము కదా! మీలో ఎవరైనా ఒకరోజు రాలేదనుకోండి అరెరె? ఈరోజు స్వామిని చూడలేదే! అని మీరు ఆవేదన చెందుతారు. మరి మీరు రాలేదని నేను కూడా అనుకుంటాననంటారా? మరి అలా మీరు అనుకున్నారనుకోండి, అది బంధనే అంటారా? పోనీ నేను మీరు రాలేదని అనుకున్నా బంధనే అవుతుంది కదా! దీనికి మీలో ఎవరైనా సమాధానం చెప్పండి" అన్నారు.



అంతా మౌనంగా ఉన్నాము. మౌనంగా ఉండటం వలన అది బంధనే అని ఒప్పుకున్నట్లవుతుంది. శ్రీబాబు మాట్లాడుతూ "పిచ్చివాళ్ళల్లారా! ఇంతేనా మీరు అర్థం చేసుకున్నది. మీ మనస్సు నామీద నిలిపి మీరు ఆవేదన చెందితే ఈ స్వామి దృష్టి మీమీద ఉండకుండా పోతుందా? దానిని బంధన అనరు. అది గురు శిష్యుల అనుబంధం అంటారు.

చూశారా! సజ్జన సాంగత్యంలో ఉన్న రుచి! మీరంతా కలిసి వుంటే ఓర్వలేని వాళ్ళు ఉంటారు. వాళ్ళు మీ అందరికీ పిచ్చి ఎక్కిందనో లేక పాడయిపోతున్నారనో అనుకుంటారు. అది అలా ఉంచండి. మీరు పేకాటలో ధనాన్ని పోగొట్టుకున్నా, లేక దుర్వ్యసనాలకు ధనాన్ని తగలేసినా ఎవ్వరూ ఏమీ అనరు. కానీ మీరు భగవంతుని సేవలో పాల్గొన్నా, లేక సజ్జన సాంగత్యము చేసినా మిమ్మల్ని సంఘంలో వెలివేసిన వ్యక్తిగా చూస్తారు.

ఒక ఇల్లాలు ఉందనుకోండి, ఇంట్లోనే ఉంటూ పతిసేవ చేసుకుంటూ సంసారము గుడుపుకుంటుంటే, ఎన్నో సూటిపోటి మాటలు అంటారు. అదేఇల్లాలు ఇంటి వ్యవహారాలు పట్టించుకోకుండా

ఊరు వెంబడి తిరిగితే ఎవరూ ఏమీ అనరు. అందుచేతనే మీ సాధనని గోప్యంగా ఉంచుకోవాలి. లేకపోతే ఎవరో ఒక విషబీజము నాటుతారు. అది చాలు ఆ వ్యక్తిని పతనము చేయడానికి. ఉదాహరణకి ఒక వ్యక్తి ఉన్నాడనుకోండి. గురుబోధ విని కాస్త మంచి మార్గములో నడుస్తున్నాడు. తన ఇదివరకటి దుష్ప్రవర్తనని మార్చుకున్నాడు. సిగరెట్టు, కాఫీ మానేశాడు.

ఇంతలో అతని పాత స్నేహితుడు ఒకడు తటస్థపడతాడు. ఆ స్నేహితుడు ఒక విషబీజము నాటుతాడు. 'నువ్వు సిగరెట్టు, కాఫీ మానేశావు. భగవంతుని సేవిస్తున్నావు, ఏమి సాధించావు?' అని ప్రశ్నిస్తాడు. అంతే ఆ విషబీజము పనిచేసిందంటే వీడు తిరిగి తన పూర్వ జీవితమే బాగుందనుకుంటాడు.

అందుచేత సాధకుడు తన సాధన విషయాన్ని చాలా గోప్యంగా ఉంచుకోవాలి" అన్నారు.

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా ఈ క్రింది మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

***ఆగస్ట్ 2023:*** AS 6271, 6533, 7789, 8141, 8142, 8144, 8145, 8795, 8830, 8838, 8847, 9119-9123 LM 4389

***సెప్టెంబర్ 2023 :*** AS 6751, 8869 - 8874, 9130, 9131, 9134, 9135 LM 4392

(గత సంచిక తరువాయి) **అమ్మ మాట** - జపమాలా ప్రసాద

## ప్రణవ స్వరూపుడు గురుదేవుడు

మానసిక పూజకి మడులు, తడులు, ఆచారాలు, విధి, నిషేదాలు లేవు. అది ఎక్కడున్నా, ఏ విధంగానైనా, ఏ అవస్థలోనైనా చేసుకోవచ్చు. పారాయణలు, పూజలు, ప్రసాదాల కంటే గొప్పది ధ్యానం. ధ్యానంలో ప్రశాంతత లభిస్తే, నీకు ధ్యానం కుదిరినట్లే. ఈ విధంగా జాగ్రదావస్థలో నీకు ధ్యానం ద్వారా చక్కటి ప్రశాంతత లభిస్తుంది. ఈ ఆనందము, ప్రశాంతత మారనటువంటివి.

దిక్కులకే దిక్కైన దేవాదిదేవుడు శ్రీగురుదేవులు మన వెనక వుండగా, మనం దిక్కులేనివాళ్ళమెలా అవుతాం? 'Why fear I am here' అన్నారు శ్రీబాబూజీ మహరాజ్. అది మనవైపుకు త్రిప్పుకున్నా కూడా కరెక్టే. ఎందుకంటే, మన పూర్వ హెడ్‌మాస్టారుగారు చెప్పినట్లు 'నేను స్వామి పాదాల చెంతనుండగా నాకు భయమేమిటి?'



మనం సంపాదించిన డిగ్రీలు, సర్టిఫికెట్లు ఏదో ఒకనాడు చెత్తబుట్టలోకి పోవలసినవే. మనం సంపాదించిన ఆస్తిపాస్తులు, మనవాళ్ళనుకున్న దారా పుత్రాదులు, బంధుమిత్రులు - ఏ ఒక్కరూ కూడా మనతో రారు. కనుక, బ్రతికి వుండగానే తనువులోని తానును గుర్తించాలి. దీనికోసమే సాధన అంతా కూడా. 'సంకీర్తన కంటే ధ్యానం గొప్పది. ధ్యానం కంటే కూడా వివేకవంతమైన విచారణ గొప్పది' అని శ్రీగురుదేవులు శెలవిచ్చివున్నారు. రాగ, తాళ, లయలపైకి పోకుండా చేసే సంకీర్తన మంచిదే. సంకీర్తన ద్వారా మన మనస్సులోని భావాలను భగవంతుడిపై కేంద్రీకరించవచ్చు. కానీ అది ఎల్లవేళలా వుంటుందా? లేదు కదా. అందుకనే ధ్యానం గొప్పదన్నారు. ధ్యానం ద్వారా చంచలమైన మనస్సును ఒకే లక్ష్యంపై నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామన్నమాట. చేస్తున్న ధ్యానం అయిపోగానే మళ్ళీ లోక వ్యాపరంలోకి పడిపోతున్నారు. దీనికి వివేకవంతమైన విచారణ జోడిస్తే, ఇది అన్నిటికన్నా గొప్పది.

సత్యాఉ సత్య విచారణ నిరంతరం తైలధారగా చేస్తే అదే ధ్యానం. హంస నీటిని, పాలను వేరుచేసి, పాలనే స్వీకరించినట్లు సత్యము, అసత్యము, నిత్యము, అనిత్యము కలిసి వున్న ఈ జగత్తులో వుండి కూడా, అనిత్యమైన దానిని వదిలివేసి, సత్యవస్తువునే గ్రహించడం వివేకవంతుడైన సాధకుడు చేసే పని.

సద్గురుదేవులు చెప్పినట్లు చేస్తే చాలు, అదే మహామంత్రం. అలా చేసినట్లయితే మనం గురుఋణం తీర్చుకున్నవాళ్ళమవుతామని శ్రీగురు దేవులే స్వయంగా చెప్పారు. 'సత్యగురువు మీ ధనధాన్యాలను, భోగ భాగ్యాలను ఏనాడూ కోరడు. ఆయన కోరికల్లా ఒక్కటే. వారు పొందిన బ్రహ్మానందం ప్రతి ఒక్క జీవుడూ పొందాలన్నదే వారి ఆశ.

**బ్రహ్మజ్ఞానికి ఒక దానిపైనే ఆశ, బ్రహ్మజ్ఞానికి లేదు వినాశము।**
**బ్రహ్మజ్ఞాని వినయ పూర్ణుడు, బ్రహ్మజ్ఞాని పరోపకారి, సంతోషి।**
**బ్రహ్మజ్ఞాని చేయునదంతయు మంచియే, బ్రహ్మజానిది సుఫలఫలము।**
**బ్రహ్మజ్ఞాని సదాసదా జాగరూకుడు, బ్రహ్మజ్ఞాని అహంకారత్యాగి ॥**

ఈ కీర్తన శ్రీగురుదేవుల ముఖతః ప్రసాదింపబడినది. అచ్చ తెలుగులోనే వుంది కనుక వేరే మళ్ళీ అర్థం చెప్పుకోనక్కర్లేదు. కానీ, **బ్రహ్మజ్ఞాని సదా సదా జాగరూకుడు** అన్న లైను మనం ఎర్రసిరాతో అండర్‌లైన్ చేసుకోవాలి. బ్రహ్మజ్ఞానే సదాసదా జాగరూకుడైతే, ఇహ మామూలు మానవుడు ఎలా వుండాలి? దీనికే గురుదేవులు ఒక ఉదంతం చెప్పేవారు. పూర్వం ఒక గురువుగారు తాము శరీరం విడిచివేసే కాలం ఆసన్నమయింది, శిష్యులందరూ వారి చుట్టూ చేరి నామం చేస్తున్నారు. గురువుగారు 'ఇప్పుడే కాదు, ఇప్పుడే కాదు' అని మెల్లగా గొణుగుతున్నారు. శిష్యులు అది చూసి వారన్నదానికి అర్థమేమిటి అని అడిగితే, గురువు గారు ఇలా అన్నారుట 'నన్ను జయించేశావురా, నన్ను జయించేశావురా' అని మాయాదేవి నా ఎదురుగా నిలబడి అంటోంది. అందుకని నేను ఆవిడతో 'ఇప్పుడేకాదు, ఇప్పుడేకాదు. నాకింక కొద్ది శ్వాసలు వున్నాయి. అవి అయిపోయేవరకు నువ్వు నా దగ్గరకు రాకు తల్లీ! ఆఖరి శ్వాస విడిచేవరకూ ఆగు. అప్పుడు నువ్వనుకో నేను నిన్ను జయించానని నాకు తెలియజేనక్కర్లేదు అని అంటున్నాను' అన్నారుట ఆ గురువుగారు.

చూశారా! ఇదీ 'బ్రహ్మజ్ఞాని సదాసదా జాగరూకుడు' అన్నదానికి

అర్థం. కనుక మాయని మనం జయించేశామని ఎప్పుడూ కూడా అనుకోకూడదు. మనం ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా ఆ మాయ అనే పెద్దపులి పంజాదెబ్బ కొడుతుంది. 'అనుక్షణం మాయ నీ వెంటనంటి వున్నదిరా. ఆ మాయను దాటగ హరినామమే శరణ్యమురా' అన్నది మరువకూడదు. అంత్యకాలంలో మీ మనస్సు భగవంతునిపై నిలపడం కోసమే మీ సాధన అంతా కూడా' అని శెలవిచ్చి వున్నారు శ్రీగురుదేవులు.

**అంత్యకాలేచ మామేవ స్మరన్ముక్త్వా కలేబరమ్**
**యః ప్రయాతి త్యజన్ దేహమ్ సయాతి పరమాం గతిమ్ ॥**

శ్రీ గీతాచార్యుడు చెబుతున్నాడు అంత్యకాలంలో, శరీరం వదిలివేసే సమయంలో ఎవరయితే భగవన్నామస్మరణ విడువకుండా చేస్తారో వారు ఉత్తమగతిని అంటే ముక్తిని పొందుతారు అని దీని అర్థం.

కనుక శ్రీగురుదేవుల యందు సంపూర్ణ విశ్వాసం కలిగి వుండి, వారు నిర్దేశించిన లక్ష్యార్థంపైనే మీ మనస్సు నిలిపి సాధన చేయండి. దానికి కావలసిన సాధన సంపత్తిని, అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములను, అఖండ ఆయురారోగ్యములను, సుఖశాంతులను ప్రసాదించి గురుపాదుకలు సర్వదా కాపాడుగాక! సుఖీభవ! సుఖీభవ!!

### *పెదనిండ్రకొలను శాఖలో కార్యక్రమాలు*

***ప్రతి గురువారము అన్నార్తులకు, సాధువులకు అన్నదానం జరుగును***

**ఆగస్ట్ 2023**

1 మంగళ - అధిక శ్రావణ పూర్ణిమ - శ్రీసద్గురుపాదపూజ

10 గురు - శ్రీ గురుదశమి - శ్రీసద్గురు పాదపూజ

31 గురు - శ్రావణ (రాఖీ) పూర్ణిమ - శ్రీ సద్గురు పాదపూజ

**సెప్టెంబర్ 2023**

6 బుధ - శ్రీకృష్ణాష్టమి - శ్రీ సద్గురు పాదపూజ

9 శని - శ్రీ గురుదశమి - శ్రీసద్గురు పాదపూజ

18 సోమ - వినాయకచవితి - శ్రీసద్గురు పాదపూజ

29 శుక్ర - భాద్రపద పూర్ణిమ - శ్రీసద్గురు పాదపూజ

# దైవం మానుష రూపేణ

(గత సంచిక తరువాయి)

-ఎన్. కుట్టీ

వెంటనే నారాయణ ' అలా అనుకోకూడదు నన్నయ్యా! మనం మానవ జన్మ ఎత్తినది ఎందుకు? మనం సదా భగవంతుణ్ణి తలుస్తూ సద్గురువును ఆశ్రయించి, వారికి సేవ చేస్తూ, తోటి మానవులకు సేవ చేస్తూ, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు, ఈర్ష్య, అసూయలను విడనాడి, సద్గురువు చెప్పినట్లు ఆచరించుకుని, మరుజన్మ లేకుండా చేసుకోవాలి. అదే మానవజన్మ వచ్చినందుకు సార్థకత' అన్నాడు.

'భలే బాగా చెప్పావు నారాయణా! నాకు తరించడానికి మంచి స్నేహితుడు దొరికాడు. భగవంతునికి ధన్యవాదాలు!' అన్నాడు నన్నయ్య.

'మనం ఈ ప్రజలందరినీ మంచిమార్గంలో పెట్టాలి. ఈ కనిపించే చక్షువులు మాయతో నిండినవి. అసలైన జ్ఞానచక్షువు మన లోపల వున్నది. దానితో చూడగలితే అసలైనది అర్థం అవుతుంది. ప్రపంచంలో ఇన్ని జీవులు లేవు, వున్నది ఒక్కటే. ఈ మాయ వలన మనకు ఇన్ని జీవులుగా కనిపిస్తోంది. ఈ జగత్తంతా మిధ్యే. అసలు జగత్ అంటే ఏమిటి? 'జ' జనించేది, 'గ' గతించేది అని అర్థం. భార్య, బిడ్డలు, బంధు మిత్రులు ఇదంతా హుళక్కే. ఈ ప్రపంచంలో ఎవరూ శాశ్వతం కాదు. పుట్టినవారు గిట్టక మానరు. భగవంతుడు కూడా మానవ రూపంలో అవతరించినప్పుడు తన అవతారాన్ని చాలిస్తాడు.

భార్య కూడా భర్త మరణించినప్పుడు కొంచెంసేపు ఏడ్చి, తన దారి తాను చూసుకుంటుంది. బంధువులు ఎంత త్వరగా తీసేద్దామని చూస్తారు. దహనం చేద్దామని చూస్తారు. గంట గంటకూ, రోజు రోజుకూ శరీరంలో శక్తి తగ్గిపోతూ వుంటుంది. మన జీవితంతో పాటు మన బిరుదులు, పొగడ్తలు, అభినందనలు మనతో పాటు రావు. అవన్నీ ఇక్కడే వదలి వెళ్ళాలి. మరణం ఏ క్షణంలో వస్తుందో మనకు తెలియదు. అందుకే అసలైన నేనును తెలుసుకోవాలి.

భగవంతుని తెలుసుకునే మార్గం మానసిక సాధన. అందువలనే మానసిక సాధన చేయాలి. బాహ్య సాధన కంటే మానసిక సాధన గొప్పది. ఏ పని చేసినా భగవంతుని తలచుకుని, ఆయన పైన

నమ్మకంతో చేయాలి. సుఖదుఃఖాలు, భయాభయాలు అన్నీ కూడా శరీరానికి సంబంధించినవే. మార్పే మరణం. మరోజన్మ రాకుండా వుండాలంటే సద్గురువును ఆశ్రయించాలి.

సద్గురువుకు ప్రథమస్థానం ఇవ్వాలి. గురుసేవ చేయాలి. గురువు చెప్పినది ఆచరించాలి. గురువుతో తర్కించకూడదు. సద్గురువును మానవమాత్రునిగా చూడకూడదు. సద్గురువు ఆ త్రిమూర్తులకంటే కూడా గొప్పవాడు. నన్నయ్యా! నీకు ఈ జన్మలోనే తరించాలని వున్నదా?' అని అడిగాడు నారాయణ.

నన్నయ్య మాట్లాడుతూ 'నారాయణా! భగవంతుని దయవల్ల నేను తప్పక ఈ జన్మలోనే తరిస్తాను. నాకు ఆ నమ్మకం వున్నది. నాకు పరిచయమైనది మామూలు స్నేహితుడు కాదు, నువ్వు సాక్షాత్ ఆ సదాశివుడవే!' అన్నాడు.

'నన్నయ్యా! నేను నీ స్నేహుతుడను. నా మీద నీకు నమ్మకం వున్నదా?' అన్నాడు నారాయణ.

'మిత్రమా! నాకు నీ మీద అపారమైన నమ్మకం ఏర్పడింది. ఇంత వివరంగా చెప్పావంటే నీవు సామాన్యుడవు కాదు. నన్ను తరింపజేయడానికి సద్గురు రూపంలో వచ్చిన భగవంతుడవు!' అని సాష్టాంగ నమస్కారాలు చేశాడు. అప్పుడు ఆ నారాయణ శ్రీ మమహావిష్ణువు రూపంలో నన్నయ్యకు దర్శనమిచ్చి, 'నన్నయ్యా! నీకిక జన్మ లేదు' అని ఆశీర్వదించాడు.

ఆ క్షణం నుంచి నన్నయ్య గురువు చెప్పిన విధంగా ఆచరించి తన జన్మను సార్థకం చేసుకున్నాడు. ఆనాటి నుంచి ఆ ఊరివారందరూ కూడా నన్నయ్యను అనుసరించి వారి జీవితాలను చరితార్థం చేసుకున్నారు. అతని భార్యాపుత్రులు కూడా తరించారు.

ఈ విధంగా భగవంతుడైన విష్ణుమూర్తి ఒక అపరిచితుడైన మిత్రుడి రూపంలో వచ్చి, ఒక సాధారణమైన వ్యక్తికి మిత్రుడై, అతనికి కైవల్యం ప్రసాదించి, అతని ద్వారా ఆ ఊరి ప్రజలకు దైవం మీద నమ్మకం కలిగించి, ఆ ఊరు ఊరినే బాగుపరచినది శ్రీ మహావిష్ణువు లీల! శ్రీ మహావిష్ణువే దైవం మానుష రూపేణ వచ్చిన భగవంతుడు!!

# అగస్త్య హృదయం

(గత సంచిక తరువాయి)

- వారణాసి కాళీ ప్రసాద్ U.S.A

శ్రీ మహా విష్ణువు దుష్టశిక్షణ చేసి నరజాతిని ధర్మపథములో నడిపించడానికి తీసుకొన్న రామావతారము యొక్క పరమార్థమైన రావణ వధకు ఉత్ప్రేరకమే ఆదిత్య హృదయము. కథాంతర్భాగములో ఆణిముత్యమై ప్రకాశిస్తూనే సాధకులకు ఎంతో అమూల్యమైన ఆధ్యాత్మిక సంపదనూ, అద్వైత సిద్ధాంతములనూ గుహ్యంగా వాల్మీకి మహర్షి ఇందులో నిక్షేపించారు.

**తతో యుద్ధ పరిశ్రాంతం** అంటూ మొదలయ్యే ఆదిత్యహృదయము గతజన్మలలోని పుణ్యఫలము వలన సంక్రమించిన మనుష్యత్వమును ముముక్షుత్వము కలిగి మహాపురుష సంశ్రయము ద్వారా తరించాలని ప్రప్రథమముగా సూచిస్తోంది.

**రామ రామ మహాబాహో శృణు గుహ్యం** అంటూ ఎంతో ఆతురతతో పలికిన గురుహృదయములోని అసలు గుహ్యము తన శిష్యుని తరింపజేయాలన్న వారి ఆర్తియే అని గుర్తించాలి. గురుబోధను శ్రవణ మననముల ద్వారా ఆకళింపు చేసుకొని విచారణ ద్వారా నిదిధ్యాసలోనికి వెళ్ళాలన్నది దీనిలోని సారాంశము. సాధనకు అవరోధములైన కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములైన అరిషడ్వర్గములను **సర్వాన్ అరీన్** అని సంబోధిస్తూనే వాటిపై నీవు తప్పక విజయము సాధించగలవన్న నమ్మకమును **సమరే విజయిష్యసి** అని గురుదేవులు అగస్త్యులు హామీ ఇస్తారు. అదే విధముగా శ్రీ బాబూజీ మహరాజ్ వారు కూడా సాధకుడు ఎన్నడూ నిరాశకు లోను కాకూడదని ఉత్తేజపరిచేవారు.

**ఏష ఏష** అంటూ ప్రత్యక్ష పరమాత్మను ఎదురుగా చూపిస్తూనే అపరోక్షజ్ఞానము కలిగించే అపారమైన గురుకృప మనకు ఆదిత్య హృదయములో కనిపిస్తుంది. దీనినే గీతాచార్యులు చూపించిన విశ్వరూప సందర్శనముగా భావించి అణువణువులోనూ తన గురుదేవుని దర్శించగలగాలన్న నిగూఢము దీనిలో దాగి ఉంది. సగుణోపాసనతో మొదలుపెట్టి నిర్గుణత్వముతో తాదాత్మ్యానికి చేరుకొనే క్రమమును మహర్షి ఇందులో వివరించారు. శ్రీ బాబూజీ మహరాజ్ వారు శలవిచ్చినట్లు ఉప్పుబొమ్మ సముద్రపు లోతును కొలవడానికి

బయలుదేరి అందులోనే విలీనమైపోయిన క్రమమును ఇది గుర్తుకు తెస్తుంది.

ఆదిత్యుడిని బాహ్యముగా దర్శిస్తూనే హృదయస్థమైన గురుదేవుని అజ్ఞానధ్వాంత మార్తాండునిగా, తిమిరనాశనునిగా **(తిమిరోన్మథనః)** గుర్తించాలన్నది మహర్షి అందిస్తున్న నిగూఢమైన సందేశం. గీతాచార్యులు కూడా భగవద్గీతలో పలుమార్లు ఆదిత్యుని జ్ఞానభాస్కరుని రూపమైన గురువుగా అభివర్ణిస్తూ **ఆదిత్య వర్ణం తమసః పరస్తాత్** అని తెలియజేస్తారు. అదే విధముగా గురు ఆదిత్యుని సర్వేశ్వరునిగా, సర్వవ్యాపకునిగా, సర్వాంతర్యామిగా గుర్తించాలన్నది ఆదిత్యహృదయము యొక్క గుహ్యమైన ప్రయోజనం.

భగవద్గీతలో గీతాచార్యులు **యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ** అని శలవిచ్చినట్లు అగస్త్యులు కూడా సాధకునికి వుండవలసిన స్థితప్రజ్ఞత్వమును తెలియజేస్తూ **ఏష సుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః** అని తెలియజేస్తారు. అంతేకాక ఉపదేశము పొందిన పిమ్మట సాధకుడు చేయవలసిన నిరంతర సాధన యొక్క ఆవశ్యకతను **త్రిరాచమ్య శుచిర్భూత్వా, ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వాతు** అంటూ వివరిస్తారు.

**అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి** అంటూ సద్యోజాతమై సాధనా సఫలతకూ, విజయ సాధనకూ గురుదేవుల దీవెనను తెలియజేస్తున్నారు. అలాంటి సాధనకు త్వరపడమన్న **(వచ త్వర ఇతి)** భగవానుని ఆదేశముతో పాటు సాధనలో పరిపూర్ణత సాధించిన సాధకుడు అద్వైత భావనలో నిరంతరానందానుభూతిని పొందే క్రమము కూడా **రావణం ప్రేక్ష్య హృష్టాత్మా** అని వాల్మీకి మహర్షి దర్శింపజేస్తున్నారు.

స్వప్రకాశముతో వెలుగొందే పరబ్రహ్మ స్వరూపమైన గురుదేవుని హృదయమే ఆదిత్యహృదయమై సాధకులందరినీ గమ్యస్థానము చేర్చగలదు అనడంలో సందేహము లేదు. ఆ హృదయబాబు యొక్క ప్రబోధమును సాధకులైన మనందరమూ శ్రద్ధగా శ్రవణం చేసి మననం ద్వారా నిదిధ్యాసకు తెచ్చుకోవాలన్నది శ్రీ గురుదేవుల ఆశీర్వాదము!

**యదాదిత్య గతం తేజో జగద్భాసయతేఖిలం।**
**యచ్చంద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్॥(భ.గీ-2.12)**

# తొందరపాటు

- పాలూరి కాళీప్రసాద్

సుబ్బారావు రిటైరై ఇంటిపట్టునే ఉంటున్నాడు. పిల్లలు పెద్దవారై తల్లిదండ్రులతోనే ఉంటున్నా, ఎవరి సంసారాన్ని వారు గడుపు కుంటున్నారు. అయితే ఈ మధ్యన ఒక విషయం సుబ్బారావుని తొలిచేస్తోంది. ఉద్యోగం చేసి తాను కూడబెట్టింది పెద్దగా ఏమీ లేకపోయినా, ఉద్యోగం చేస్తున్నన్నాళ్ళూ తనకు ఇంట్లో ఎంతో గౌరవం దక్కేది. ఎవరు ఎన్ని మాట్లాడినా చివరికి తన మాటే నెగ్గేది. అలాంటిది ఈ మధ్య పిల్లలు తనను లక్ష్యపెట్టడం లేదు. కాలానికి తగ్గట్లు తాను మారలేడు. అలాగని తన మాట నెగ్గాలనే పంతాన్ని వదులుకోలేడు. దీంతో రోజూ ఇంట్లో తగవులే.

'ఈ సంసారాన్ని నేను భరించలేను. ఇప్పుడే అన్నీ వదిలేస్తున్నా' అని రోజుకు నాలుగైదుసార్లు అంటూ ఉంటాడు కానీ దేనినీ అంత తేలికగా వదలలేడు. ఇంకా తన తాతలనాటి ఆస్తి తన చేతిలో వుండటంవల్లే ఈమాత్రం మర్యాద అయినా దక్కుతోందని, అది కాస్తా పిల్లల పేరుమీద పెడితే తన బ్రతుకు బస్టాండేనని సుబ్బారావుకు గట్టి నమ్మకం. దాంతో రోజూ అన్నిసార్లు మాటల్లో వదిలేస్తున్నా మనసులో మాత్రం సన్యసించ లేకపోతున్నాడు. ఇలా ఉండగా ఒకరోజు ఏదో కారణంమీద ఇంట్లో పెద్ద గొడవ అయ్యింది. అలిగిన సుబ్బారావు తట్టాబుట్టా సర్దుకుని రైలెక్కాడు. ఆ రైలు కొన్ని స్టేషన్లు దాటాక అనుకోకుండా తన బాల్యమిత్రుడు వెంకట్రావు తారసిల్లాడు.

కుశలప్రశ్నల అనంతరం విషయం తెలుసుకున్న వెంకట్రావు పెద్దగా నవ్వుతూ 'ఒరేయ్ సుబ్బారావూ! ఇంత వయసొచ్చినా నీకింకా చిన్నతనం పోలేదురా. ఇలాంటి తొందరపాటు నిర్ణయాలు ఎప్పుడూ చేటే చేస్తాయి కానీ మంచి చెయ్యవు. కొడుకో కోడలో తిట్టారనో, తనను సరిగా గౌరవించలేదనో వృద్ధాశ్రమాలలో చేరి అక్కడ రెండుమూడు రోజులు కూడా ఇమడలేక మళ్ళీ ఇంటికి తిరిగి వస్తున్నవాళ్ళని ఎంతమందిని చూడటం లేదు? అయినా తమకు పెళ్ళి అవగానే తల్లిదండ్రుల్ని బలవంతంగా వృద్ధాశ్రమాలలో చేర్పించే పిల్లలున్న ఈ కాలంలో మీకు ఇంత వయసొచ్చినా, వారివారి సంసారాలు, పిల్లలు వాళ్ళకి వచ్చినా నీ పిల్లలు ఇంకా మీ దగ్గరే ఉంటూ మిమ్మల్ని చూసుకుంటుంటే అది అదృష్టంగా భావించక ఇదేం పనిరా?

అయినా నీకు సంపాదన లేదనో, ఆస్తి పంచి ఇవ్వలేదనో నీ

పిల్లలు నీకు గౌరవం ఇవ్వడం లేదని ఎందుకనుకుంటున్నావు? నీకు జరిగే అవమానాలు ఎప్పటికీ నామాటే నెగ్గాలనే నీ మొండితనం వల్లనో, ఇంట్లో ఎవరినీ నమ్మక ప్రతి విషయం గోప్యంగా ఉంచుకొనే నీ అభద్రతా భావం వల్లనో, లేక కాలం నిత్యం మారుతూ ఉంటుందనే నిజాన్ని గుర్తించక ఎప్పటికీ మా కాలంలో జరిగినట్లే జరగాలనే నీ చాదస్తం వల్లనో అని ఎందుకు ఆలోచించవు? చిన్నప్పుడు మన ఆలోచనలు ఎలా ఉన్నా పెద్దల మాట విని తీరాలి. అలాగే కొంచెం పెద్దవాళ్ళమయి మన సంసారాలు మనకు వచ్చాక ఇంట్లో వాళ్ళందరూ మన మాట వింటారు. కానీ మనకు వయసుడిగిన తరువాత మళ్ళీ మనం పిల్లల మాట వినక తప్పదు.

అసలు ఎంతసేపూ మన సంప్రదాయం, సంస్కారం, ధర్మం అంటూ కబుర్లు చెబుతావు కానీ మన సనాతన ధర్మంలో కొడుకుకి వివాహమై ఒక సంతానం కలిగిన వెంటనే ఆ తండ్రి తన బాధ్యతలన్నీ కొడుకుకు అప్పగించి వానప్రస్థం స్వీకరించాలని చెప్పారు కదా! అలాగే కోడలు ఇంట్లో అడుగు పెట్టగానే అత్తగారు తన బాధ్యతలు కోడలికి అప్పగించాల్సిందే. లేకపోతే వారు ఎదిగేదెప్పుడు? వీరికి సంసార బంధం తీరేదెప్పుడు? "నేను చిన్నప్పుడే బాధ్యతలని స్వీకరించి ఎన్నో కష్టాలు పడ్డాను. నా పిల్లలు అలా కష్టపడకూడదు" అని అతిగా ఆలోచించి బాధ్యతలు అప్పజెప్పకపోతే ఆ పిల్లల పతనానికి నీవే బాధ్యుడవు అవుతావు.

అయినా ఎంతసేపూ "నేనేదో కుటుంబం కోసం త్యాగం చేశాను. అయినా నాకు దక్కాల్సిన గౌరవం దక్కట్లేదు అనుకుంటున్నావు" కానీ నీకోసం నీ పిల్లలు ఎంత త్యాగం చేస్తున్నారో ఎప్పుడైనా ఆలోచించావా? ఇంట్లో ఒక పనికిరాని పాత వస్తువునే వదులుకోలేని నువ్వు, వాళ్ళు ఎన్ని వదులుకుంటే ఇవాళ ఇలా నీతో కలిసి ఉంటున్నారో ఎప్పుడైనా ఆలోచించావా? ఏ ఆలోచనా లేకుండా తొందరపడి ఇలా సన్యాసం తీసుకోవాలనే నిర్ణయం ఎంతటి అవివేకం? సన్యాసమనేది ఈ ప్రపంచంయొక్క అశాశ్వతత్వాన్ని, నిస్సారతను క్షుణ్ణంగా గ్రహించి ఒక పరిపక్వతతో కూడిన నిశ్చయ మనస్సుతో తీసుకోవలసిన నిర్ణయం. అంతేకానీ ఇలా ఆవేశంతో, అనాలోచితంగా తీసుకోవటం సరికాదు.

నేనేదో మన సనాతన ధర్మాన్ని ఉద్ధరిస్తున్నానని ప్రగల్భాలు పలుకుతావు కానీ అసలు మన సనాతన ధర్మంలో బ్రహ్మచారి అయినవాడు తల్లి అనుమతి లేకుండా, గృహస్తు అయినవాడు భార్య అనుమతి లేకుండా సన్యాసం తీసుకోవడం నిషేధం, తెలుసా? అయినా

ఈ వైరాగ్యం పెళ్ళి చేసుకోకముందు ఉండాలి కానీ పెళ్ళయి ఒక కుటుంబం ఏర్పడ్డాక, చెప్పాపెట్టకుండా వదిలేసి పోయేవాడిని పిరికివాడు అంటారు కానీ సన్యాసి అనరు. వైరాగ్యం అంటే రాగద్వేషాలకతీతంగా అన్నిటినీ సమానంగా చూడటం, అంతేకానీ కుటుంబం మీద ద్వేషం పెంచుకొని వదిలేసి పోవడం కాదు. ఆ మధ్య నేనిలాగే సన్యాసం పుచ్చుకుందామని హృషీకేశ్ వెళ్ళిపోయాను. అక్కడ కనిపించిన ఒక మహాత్ముడు భార్య అనుమతి లేనందున నేను సన్యాసానికి పనికిరానని వివరించి వారి ఆశ్రమంలో కొంతకాలం ఉండటానికి మాత్రం అనుమతించారు. అయితే అక్కడ రోజుకి ఒక్కసారి మాత్రమే రొట్టెలు, పాలు అందించేవారు. మూడుపూటలా కడుపునిండా తినడం అలవాటు పడిన నా ప్రాణానికి అది సరిపోయేది కాదు. ఆకలి బాధను తట్టుకోలేక చివరికి ప్రక్క గదిలో రోజంతా ధ్యానం చేసుకుంటున్న మహాత్ముని ఆహారాన్ని దొంగిలించడానికి కూడా పూనుకున్నాను. అప్పుడు నాకు కనువిప్పు కలిగి ఆ మహాత్ముని పాదాలపై పడి మార్గదర్శనం చేయమని ప్రార్థించాను.

ఆయన "నాయనా! సాధనకు సంసారం అడ్డు కాదు. పైగా అది నీకొక పెట్టని కోటవంటిది. నీకు ఎటువంటి కోరిక కలిగినా అది ధర్మబద్ధంగా తీర్చుకొని, ఆ తరువాత ఆ కోరిక వలన కలిగిన సుఖం ఎంత అశాశ్వతమో విచారణ ద్వారా గ్రహించి దానిని అధిగమించడానికి అవకాశం కల్పిస్తుంది. అదే సన్యాసి జీవితం బహు ప్రమాదకరమైనది. అది కోట బయట నిలిచి శత్రువుతో యుద్ధం చేయడంలాంటిది. ఎటువంటి రక్షణ లేకపోవడంతో ఏ క్షణంలోనైనా అంతఃశ్శత్రువుల చేతిలో పరాజయం పాలు కావచ్చు.

సంసారులై కూడా ఆధ్యాత్మిక జిజ్ఞాస కలిగిన నీలాంటి వారికోసం మీ ఆంధ్రదేశంలోనే **శ్రీ కాళీ గార్డెన్స్** ఆశ్రమాన్ని **శ్రీ బాబూజీ మహరాజ్ వారు స్థాపించారు.** అక్కడకు వెళ్ళి చక్కగా సాధన చేసుకొని తరించు" అని మార్గదర్శనం చేసి నన్ను పంపించారు' అని సుబ్బారావుని సమాధానపరచి తిరిగి ఇంటికి పంపించాడు.

**గయ్యాళి పెండ్లాము యల్లరి పిల్లలు**
**భరియించలేక సన్యాసమందువు**
**కోటలోనుండి పోరు మేటిది గాదె**
**కాళీ ప్రసాదు మాట కాంతిబాట!**

# సంసారపంకనిర్మగ్న సముద్ధరణ పండితా

- భాగవతుల హనుమత్ జయప్రద

(గత సంచిక తరువాయి)

అందరూ అడుగుతారు, "రాజా ! మీరు ఇంత వైరాగ్యంతో ఎలా వుండగలిగారు? ప్రతిసారి మేము తరిమికొట్టినా కూడా ఏ రాజుగారు కూడా ఆ పదవి, సింహాసనం మీద వ్యామోహంతో వదిలి వెళ్ళేవారు కాదు. మీ వల్ల ఎలా సాధ్యం అయింది?" అని. అప్పుడు రాజు చెప్పాడు "నేను రాజ్యానికి వచ్చిన మరుసటి రోజే నాకు తెల్సు, 5 సంవత్సరాల తరవాత నేను వదిలి వెళ్ళిపోవాలి అని. అందుకనే ప్రతి రోజు నేను ఈ భవనాన్ని నిర్మిస్తూ వస్తున్నాను. అందుకని నేను ఇవాళ్టి రోజున ఇందులో ఉండగలుగుతున్నాను".

మనం కూడా ఈ శరీరాన్ని ఎపుడో ఒకప్పుడు వదలి వెళ్ళవలసి వస్తుంది. ఆ రోజున మనం హాయిగా నవ్వుతూ వదిలి వెళ్ళగలగాలి. కానీ మనం భవనం నిర్మించాల్సిన అవసరం ఏముంది? మన హృదయంలోనే హృదయబాబుగా ఉన్న గురుపరమాత్మ కొలువై వుండగా మనకి వేరే భవనాలతో పని ఏముంది? శ్రీ రామకృష్ణ పరమహంస లాగానే శ్రీగురుదేవులు కూడా ఎన్నోమార్లు మనకి తమయొక్క ఆధ్యాత్మిక భోధలలో నిష్కామకర్మ గురించి చెప్పియున్నారు. శ్రీ బాబు బోధలలో అమృతతుల్యమైన ఒక కీర్తన "మమకారములో పడకుమురా, మాధవుని తలచరా జీవా! కామ క్రోధ మద లోభ మోహములు, కానరాక నిను కబళించునురా, కాంచలేవురా సత్య మార్గమును, గురు చరణములే నిను రక్షించును."

పైన ఉన్న చరణములో కానరాక నిను కబళించునురా అనేది వాస్తవికతను తెలియబరుస్తున్నది. శ్రీ గురుదేవులు చెప్పారు, ఒక కుక్క ఎలా అయితే మాంసం అనుకుని ఒక ఎముకని కొరుకుతూ, ఆ వచ్చే రక్తం, తన రక్తం అని తెలుసుకోకుండా ఆస్వాదిస్తోందో, ఆశ చేత ఒక కోతి తన చేతిని తానే ఎలా అయితే బంధించుకుని బాధపడిందో, అదే విధంగా మన కామ క్రోధాది గుణాలు కూడా మనకి తెలియకుండా మనలని కబళిస్తున్నాయి. కామక్రోధాది గుణాలద్వారా మనకి వచ్చే విషయంసుఖం ఎప్పుడూ పరిపూర్ణమైన ఆనందాన్ని ఇవ్వలేదు. అది

ఒక్క గురుచరణారవిందముల యందు ఎప్పుడైతే మన మనస్సు లగ్నం అవుతుందో, అప్పుడు ప్రతి విషయాన్నీ ఒక సాక్షిలాగా, చూడడటానికి మనసు మెల్లిగ అలవాటు పడుతుంది. అప్పుడు సంసారబాధ్యత ఎవరిదీ? గురుదేవునిదే కదా?

మా తాతగారు అయిన శ్రీ వారణాసి ఆదినారాయణ శాస్త్రిగారు శ్రీబాబుకి అనన్యభక్తులు. ఆయన జీవితంలో జరిగిన అనుభవాలలో ఒకటి ఇక్కడ వ్రాయదలిచాను. ఒకసారి మా తాతగారు ఆంధ్రాబ్యాంకులో పనిచేస్తున్న రోజుల్లో, శ్రీ బాబు ఉండిపొమ్మన్నారు అని ఆశ్రమం లోనే చాలారోజులు ఉండిపోయారట. అలా కొన్నిరోజుల తర్వాత శ్రీబాబు దగ్గర సెలవు తీసుకుని మరల బ్యాంకుకి వెళ్ళగానే, ఆయనకి రావాల్సిన నెలజీతం మొత్తం ఆయన చేతిలో పెట్టారట బ్యాంకువాళ్ళు. 'అదేమిటి! నేను రాలేదుగా ఆఫీస్‌కి' అంటే, 'నువ్వు రాకపోవడం ఏమిటి? రోజూ వచ్చి పని చేసింది నువ్వేగా, ఇదుగో కావాలంటే రిజిస్టర్‌లో నీ రోజువారి సంతకం' అని చూపించారుట బ్యాంకువారు. అలా సంసారానికి కావల్సిన ధనాన్ని కూడా శ్రీబాబు సంపాదించిపెట్టారు అనమాట. ఇది శ్రీబాబు తమయొక్క భక్తులయందు చూపించే అపార కరుణకి చిన్న ఉదాహరణ మాత్రమే.

అనన్యసామాన్యమైన, అతిదుర్లభమైన శ్రీగురు చరణసన్నిధి గురించి వర్ణించడానికి, నా వయసు, అనుభవము ఏ మాత్రం సరిపోవు. ఆ ఆనందాన్ని అనుభవిస్తున్న, అనుభవించిన వారి సాంగత్యాన్ని ప్రసాదించమని ఆ జగన్మాతను ప్రార్థించడం తప్ప!



# కాకి - ఖాకి

- వాట్సాప్ ఆర్టికల్స్ నుండి

నమ్మకానికి మరో రూపమే దేవుడు!

ఒకప్పుడు ఒక రాష్ట్రంలో కర్ఫ్యూ నిర్వహిస్తున్నప్పుడు, ఒక పేద ముసలావిడ పది ఇళ్లల్లో పాచిపని చేసుకుంటూ తలిదండ్రులు లేని తన మనవడి ఆకలితీర్చేది! ఆ కర్ఫ్యూవల్ల ఇంటి తలుపుకూడా తీయడానికి వీలులేని పరిస్థితుల్లో, ఆ ముసలావిడ తన మనవడి ఆకలి తీర్చలేక తన బాధను దేవునికి మొర పెట్టుకోవడానికి మోకాళ్ళ మీద మొకరిల్లి ప్రార్థన చేస్తోంది.

ప్రార్థనలో ఆవిడ దేవునితో "దేవా! ఆకలితో ఉన్న ఒక మనిషికి ఒకప్పుడు కాకితో ఆహారాన్ని సమకూర్చావు. అలాగే నా మనవడి ఆకలి కూడా తీర్చగలవని ప్రాధేయపడుతున్నాను" అన్నది. ఆ మాట విన్న తన మనవడు కాకి ఆహారాన్ని తెస్తుందని నమ్మి, కాకి లోపలికి రావాలంటే తలుపులు తెరిచి లేవని, వెంటనే కిటికీ తలుపులు తెరిచాడు. అయితే, ఆ కిటికీ పక్కనే కాపలాగా నిలబడి ఉన్న ఒక పోలీస్ వెంటనే కిటికీ తలుపుమీద కొట్టి లోపలికి తొంగిచూశాడు. లోపల ఓ పసి పిల్లవాడు బిక్కమోహం వేసుకుని అతని వంక బెదురుగా చూస్తుంటే, ఆ పోలీసు "ఏరా? తలుపెందుకు తీశావ్?" అన్నాడు. ఆ పిల్లవాడు "మా బామ్మ దేవునికి ప్రార్థన చేసింది. దేవుడు కాకితో ఆహారం పంపుతాడని అంటుంది" అన్నాడు. "అందుకే కిటికీ తలుపు తీశాను" అన్నాడు.

అప్పుడా పోలీసు లోపల గదిలో మోకాళ్ళ మీద ప్రార్థన చేస్తున్న ముసలావిడని చూసి ఆ పిల్లవాడితో "ఆకలి వేస్తుందా?" అని అడిగి "మీ బామ్మ చెప్పిన కాకిని నేనే! నువ్వు కిటికీ తలుపులు వేసుకుని లోపలే వుండు. నేను మళ్ళీ వచ్చి తలుపు కొట్టినప్పుడు తియ్యి" అని చెప్పాడు. అతను ఒక మూసివున్న పచారికొట్టు తీయించి ఉప్పులు, పప్పులు, బియ్యం అన్నీ తీసుకుని ఆ రోజుకి తనకిచ్చిన భోజనాన్ని కూడా తీసుకెళ్ళి ఆ పిల్లవాడి ఇంటి కిటికీ దగ్గరికి వెళ్ళి తలుపుకొట్టి అందించాడు. ఆ ముసలావిడ ప్రార్థన విన్న దేవుడు ఆ 'ఖాకీ' ద్వారా ఆకలి తీర్చాడు.

ఒకరిది ప్రార్థన! ఇంకొకరిది విశ్వాసం! మరొకరిది ప్రేమ పూరిత సహాయం! దిక్కులేని వారికి దేవుడే దిక్కు! ముసలావిడ ఆ సమయంలో

ఏ విధంగానూ అవకాశం లేకపోయినా దేవుడు చేసిన మహా అద్భుతాలను గుర్తు చేసుకుంటూ స్తుతిస్తూ చేసిన ప్రార్థన! 'నమ్మకం' ఆ చిన్న పిల్లవాడు తన మామ్మ చేసిన ప్రార్థనకు దేవుడు సమాధానమిస్తాడని నమ్మి కిటికీ తెరిచి మరీ వెతకడం! నమ్మకానికి మరో రూపవే. ఆ పిల్లవాడికి దేవుడిమీద ఉన్న నమ్మకానికి ఆశ్చర్యపోయిన ఒక పోలీసు ఆ పిల్లవాడి ఆకలిని గుర్తించి తన వంతు 'సహాయం' చేయడం!

పాలలో పెరుగు, వెన్న, నెయ్యి దాగి ఉన్నట్లు నీ నమ్మకంలో ఎన్నో మహా అద్భుతాలు దాగి ఉన్నాయి! అవి చూడాలంటే కాస్తంత ఓపిక, మనోధైర్యం కష్టపడే తత్వం ఉంటే చాలు! భగవంతుడు లేనిదెక్కడ? సర్వం శ్రీకృష్ణార్పణమస్తు.

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**కార్యక్రమాలలో ఏమైనా మార్పులు వుంటే ఎప్పటికప్పుడు హైదరాబాద్‌శాఖవారి వాట్సప్ గ్రూప్‌లో తెలుపబడును......**

**ఆగస్ట్ 2023**

1 మంగళ - అధిక శ్రావణ పూర్ణిమ - సా. 5-30 సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్త సమారాధన.

10 గురు - శ్రీగురుదశమి - సా. 5-30 సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్త సమారాధన.

31 గురు - శ్రావణ (రాఖీ) పూర్ణిమ - సా. 5-30 సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్త సమారాధన.

**సెప్టెంబర్ 2023**

6 బుధ - శ్రీకృష్ణాష్టమి - సా. 5-30 సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్త సమారాధన.

9 శని - శ్రీగురుదశమి - సా. 5-30 సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్త సమారాధన.

18 సోమ - వినాయకచవితి - సా. 5-30 సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్త సమారాధన.

29 శుక్ర - భాద్రపద పూర్ణిమ - సా. 5-30 సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్త సమారాధన.


అహంకారం
ముకుంద్
నేను సృష్టించిన ఘోరమైన అఘాసురుడిని బాల కృష్ణుడు చంపేశాడా? తన శక్తిని పరీక్షించి చూడాలి.
1
వెంటనే నా రధాన్ని సిద్ధ పరచండి.
చిత్తం!
2


అదేంటి! ఇంత బాలకుడు అంత రాక్షసుడు, అది కూడా నేను సృష్టించిన రాక్షసుడిని చంపేశాడా! ఇతన్ని నేను పరీక్షించాలి.
3


గోవులు అరుస్తున్నట్లు ఉన్నాయి. ఇప్పుడే ఒకసారి చూసి వస్తాను!
4


5


నా స్నేహితులెక్కడ
ఉన్నారు.... ఇదేమిటి?
6


ఓహో! బ్రహ్మదేవుడి
మాయాజాలమా!
7


ఇప్పుడు బ్రహ్మదేవుడికి
చూపిస్తాను నా లీల!
సశేషం.
8

# గోరక్షనాథ్

సేకరణ - మురళి

శివభగవానుని వద్ద ఉపదేశం పొందిన యోగి మత్స్యేంద్రనాథ్ శివుని మార్గదర్శకాలకు అనుగుణంగా యోగాభ్యాసం చేస్తూ శివుని మరియు శక్తిని ఆరాధించేవాడు. పన్నెండు సంవత్సరాల సాధనతో యోగ శక్తులు, సిద్ధులు పొందాడు. యోగాను ప్రచారం చేస్తూ యావత్ భారత దేశం, నేపాల్ దేశాలలో విస్తృతంగా పర్యటించారు. తన పర్యటనలో భాగముగా ఒకసారి గోదావరి నదీ తీరాన ఉన్న చంద్రగిరి గ్రామానికి చేరుకున్నారు. ఆ గ్రామంలో ఒక ఇంటి యజమాని సూరజ్, అతని భార్య సరస్వతి నివశిస్తున్నారు. మత్స్యేంద్రనాథ్ వారి ఇంటి ముందుగా వెడుతుండగా, సరస్వతి ఆయనను గౌరంగా పిలిచి తమ ఆతిధ్యాన్ని స్వీకరించమని కోరింది. ఆ దంపతుల భక్తికి ప్రసన్నుడై, కొంతకాలం వారి ఇంటివద్దనే ఉన్నారు.

తను బయలుదేరే సమయం వచ్చినప్పుడు సరస్వతి చేసిన సేవలకు ప్రసన్నుడై ఆమెను ఏదైనా కోరుకోమన్నారు. సరస్వతి కన్నీళ్ళతో చేతులు జోడించి 'మాకు అన్నీ సమృద్ధిగా ఇచ్చాడు భగవంతుడు, కాని సంతానం ఇవ్వలేద'ని బాధపడింది. మత్స్యేంద్ర నాథులు ఆమెను అనుగ్రహించి, తన జోలెలోనుంచి కొంత భస్మం తీసి, మంత్రించి ఆమెకు యిచ్చారు. 'ఈ భస్మాన్ని ఏమి చెయ్యాలి?' అని అడిగింది ఆమె. యోగి 'దీనిని మీరు స్వీకరిస్తే సంతానం కలుగుతుంది' అని చెప్పి వెళ్ళిపోయారు. ఆమె యోగి తనను అపహాస్యం చేశారని, పనికిమాలిన బూడిద యిచ్చారని, తాను మోసపోయానని భావించి ఆ భస్మాన్ని ఆవుపేడ నిలవచేసే ప్రదేశంలో చిమ్మివేసింది. తరువాత ఆ విషయాన్ని ఆమె పూర్తిగా మరిచిపోయింది.

పన్నెండు సంవత్సరాల తరువాత మత్స్యేంద్రనాథులు ఆ దారిన వెళ్తూ సూరజ్, సరస్వతులు నివశించే యింటికి వెళ్ళి కుశల ప్రశ్నల తరువాత 'మీ అబ్బాయి బాగున్నాడని అనుకుంటున్నాను. నాకు చూపించు' అని అడిగారు. సరస్వతి 'నాకు పిల్లలు లేరు. మీరు ఎవరి గురించి అడుగుతున్నారు?' అని సమాధానం చెప్పింది. మత్స్యేంద్రనాథులు యోగశక్తి కలవారు. వారి మాట ఎన్నడూ అసత్యం కాలేదు కాబట్టి ఆశ్చర్యపోవటం ఆయన వంతు అయ్యింది. మత్స్యేంద్రనాథులు: 'పన్నెండు సంవత్సరాల క్రితం మీకు కుమారుడిని ప్రసాదించానుకదా?' అని అడిగారు. సరస్వతి 'ఏ కొడుకు గురించి మాట్లాడుతున్నారు? ఈ పేదస్త్రీని ఎందుకు

ఆటపట్టిస్తున్నారు? నా దగ్గరే పుష్కలంగా ఉన్న బూడిద కదా మీరు యిచ్చింది?' అని సమాధానం చెప్పింది. ఆమె చెప్పేది విని ఆశ్చర్యపోయారు మత్స్యేంద్రనాథులు. 'మీకు యిచ్చిన భస్మాన్ని స్వీకరించలేదా, ఏమి చేశారు?' అని అడిగారు. 'లేదు మేము స్వీకరించలేదు. ఆ భస్మాన్ని మేము ఆవు పేడను ఉంచే ప్రదేశంలో విసిరేశాను' - అని ఆమె సమాధానం చెప్పింది. వెంటనే ఆ స్థలాన్ని చూపించమన్నారు మత్స్యేంద్రనాథులు. సరస్వతి తాను భస్మం చల్లిన ప్రదేశాన్ని చూపించింది.

మత్స్యేంద్రనాథులు 'నా బిడ్డా ఎక్కడ ఉన్నావు? బయటకు రా' అని పిలిచారు. కొంచెం సేపు తర్వాత 'ఇదిగో స్వామీ ఇక్కడ ఉన్నాను' అని పేడ గుట్టలోనుంచి సమాధానం వచ్చింది. ఆ పేడను తొలగించగా దాని క్రింద దివ్య తేజస్సుతో పన్నెండేళ్ళ బాలుడు కూర్చుని ఉన్నాడు. ఆ చుట్టుప్రక్కల వారంతా ఈ అద్భుతాన్ని చూసి ఆశ్చర్యపోయారు. మత్స్యేంద్రనాథులు ఆ బాలునితో 'పన్నెండు సంవత్సరాలక్రితం ఈ స్త్రీకి యిచ్చిన భస్మాన్ని దుర్వినియోగం చేసింది, కాబట్టి ఆమెకు నీపై హక్కు లేదు. నీకు గోరక్షనాథ్ అనే నామం యిస్తున్నాను. ఇకనుంచి యోగివై, నాథ్ సాంప్రదాయంలో హిందుత్వాన్ని ప్రచారం చేస్తూ, భక్తులకు మార్గ నిర్దేశం చేస్తూ, దీనజనోద్ధరణకై నీ జీవితాన్ని అంకితం చేసుకో' అని బోధించి తనతో పాటు తీర్థయాత్రలకు తీసుకువెళ్ళారు.

గోరక్షనాథ్ గురువు మత్స్యేంద్రనాథుల మార్గదర్శకానికి అనుగుణముగా ఆధ్యాత్మిక సాధన చేస్తూ, యోగాను అభ్యసిస్తూ బౌద్ధమతంలో బోధిసత్వుని సాక్షాత్కారం పొందారు. గోరక్షనాథ్ భారతదేశం అంతటా విస్తృతంగా పర్యటిస్తూ యోగసాధనలో మంచి పట్టును సాధించారు. విశిష్ఠ సాధువుగా పేరుగాంచారు. భారతీయ ఆధ్యాత్మిక రంగంలో విశిష్ఠ స్థానం పొందారు. 'మనం ఈ ప్రపంచంలోకి ఖాళీ చేతులతో మరియు ఒంటరిగా వస్తున్నాము మరియు ఇక్కడ నుండి ఖాళీ చేతులతో మరియు ఒంటరిగా వెళ్తున్నాము. అటువంటి అశాశ్వతమైన దానికోసం ఎందుకింత తాపత్రయం?' అని బోధించేవారు. గురుదేవుల ఆజ్ఞానుసారం లక్షలమందికి మంత్రోపదేశం చేసి వారికి మార్గదర్శకులయ్యారు. గోరఖ్‌నాథ్ 11వ శతాబ్దకాలం నాటివారు. అప్పటిలోనే యాత్రికులు, భక్తుల సౌకర్యార్థం లంగరులు (ఉచిత భోజనశాలలు) ఏర్పాటు చేయించారు. గోరఖ్‌నాథ్ పేరుమీద ఏర్పడినదే నేటి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్.

# బ్రహ్మలీన పరమపూజ్య శ్రీశ్రీశ్రీ 108 దండి నిర్మలానందగిరి స్వామి వారికి సమర్పించు శ్రద్ధాంజలి



**"అనిత్యం శరీరాణి విభవోనైవ శాశ్వతః।**
**నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్య ధర్మ సంగ్రహః॥**

"శరీరం నిత్యం కాదు. ఎందువలన? అది వచ్చింది కాబట్టి పోతుంది, సత్యం కాదు. నీవో? నీవు అంటే పుట్టి కాలగర్భంలో కలసి పోయే ఈ పాంచభౌతిక శరీరం కాదు. మృణ్మయ శరీరం కాదు. చిన్మయ శరీరం" ఈ మాటలు శ్రీ స్వామివారు గత సంవత్సరం (2022) శ్రీదేవీనవరాత్రి ఉత్సవాలలో చేసిన ప్రసంగంలోనివి. "'అమ్మ'ను జగన్మాతరూపంలో చూస్తున్నాను" అనేవారు. వారు ఇంకా ఇలా ప్రసంగించారు, "బ్రహ్మము మారేది కాదు. కనబడే నామరూపాలు మిథ్య. ఇది అజ్ఞానం వల్ల వచ్చింది. జ్ఞానం లేకపోవడమే అజ్ఞానం. ప్రకాశం లేకపోవటమే చీకటి. అహం వుంటే జీవుడు. అహం తొలగిస్తే బ్రహ్మమే. పొట్టు ఉంటే వడ్లగింజ. పొట్టు తొలగితే బియ్యపుగింజ. నువ్వు జీవుడివి కాదు బ్రహ్మమే. ఈ క్షణం బ్రహ్మ అనుకుంటే నువ్వు బ్రహ్మవే. బ్రహ్మమంటే అర్థం - దేహ ధ్యాస లేకపోవటమే. అయితే ఆ విశ్వాసం నీకు ఉండాలి. అహం అనే పొట్టు ఉంటే జీవుడు. అది పోతే బ్రహ్మ. అందుచేత అహం తొలగించుకో! అహం గురుబోధా శ్రవణం వల్ల పోతుంది. **"శ్రుతం హరతి పాపాని"** గురువుని ఆశ్రయించు! గురుసేవ చేసుకో! గురుబోధ విను! గురువు ఆశీర్వాదం ఉంటే సమస్త దేవతల కృప ఉంటుంది.

"నేను బ్రహ్మానంద స్థితిలో ఓలలాడుతున్నాను. ఆ స్థితికి మీరు

రావాలనేదే నా ఆశ. గురువాక్య శ్రవణం ద్వారా '**అహంబ్రహ్మాస్మి**' అనే వృత్తి కలిగి, 'సాక్షాత్ బ్రహ్మమే నేను' అనే దృఢ అపరోక్ష జ్ఞానం మీ అందరికీ గురువులు కలుగజేయుదురు గాక!" అని వారి ఆశీస్సులను భక్తుందరికీ అందజేసారు. శ్రీ స్వామివారి ప్రసంగాలు ఇలా సూటిగా, అందరికీ అర్థమయ్యేవిగా వుంటాయి. "**అపరోక్షానుభూతి**" అనే అంశంపైన చాతుర్మాస్య దీక్షలో ప్రసంగం చేశారు. "నిన్ను నిద్రలో లేపి, 'నువ్వు ఎవరివి?' అని అడిగితే, 'నేను బ్రహ్మను' అని చెప్పగలిగే దృఢ అపరోక్షానుభూతిని మీరు పొందాలి" అన్నారు. వారు తమకు కలిగిన అస్వస్థత, "ఈ శరీరానికే" అనే స్థితిలో వుంటూ ది.12.07.2023 బుధవారము నాడు శ్రీకాళీవనాశ్రమములోనే స్వస్వరూపంలో లయమయినారు.

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు, ఆశ్రమ నివాసులు అయిన శ్రీమతి అడపా రామతులసి (కుమారస్వామి గారి ధర్మపత్ని) 15-7-2023 శనివారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 63 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము.

## సమర్థ సద్గురు మాసపత్రిక చందావివరములు

విడి ప్రతి -10రూ,

సంవత్సర చందా -120రూ,

5 సంవత్సరాలకు - 500రూ,

జీవిత చందా (15 సం॥లకు) -1250రూ.

రాజ పోషకులు - 5,116 రూ.

మహారాజ పోషకులు - 11,116 రూ.

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమ కార్యక్రమాలు

**ఆగస్ట్ 2023**

1 మంగళ - అధిక శ్రావణ పూర్ణిమ - శ్రీసద్గురు పాదపూజ

10 గురు - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ

14 సోమ - మాసశివరాత్రి

16 బుధ - అమావాస్య

19 శని - శ్రావణ శుద్ధ తదియ - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ

25 శుక్ర - వరలక్ష్మీ వ్రతం

30 గురు - శ్రావణ (రాఖీ) పూర్ణిమ - శ్రీ సద్గురుపాదపూజ, భక్తసమారాధన

**సెప్టెంబరు 2023**

5 మంగళ - ఉపాధ్యాయ దినోత్సవం

6 బుధ - శ్రీ కృష్ణాష్టమి - కలశస్థాపన, శ్రీ రాధాకృష్ణ సహస్రనామార్చన, భక్త సమారాధన. రాత్రి 7.00 గం.లకు శ్రీ సద్గురు పాదపూజ

7 గురు - శ్రీ కృష్ణాష్టమి - ఉ.11.00 గం.లకు సామూహిక శ్రీ రాధాకృష్ణ సహస్రనామార్చన, భక్త సమారాధన

8 శుక్ర - శ్రీ కృష్ణాష్టమి సత్సంగం

9 శని - శ్రీగురుదశమి - ఏకాహం, సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ

13 బుధ - మాసశివరాత్రి

14 గురు - అమావాస్య

18 సోమ - వినాయకచవితి - తె.జా. 5.30 గం.లకు శ్రీ సద్గురు పాదపూజ. ఉ.11.00 గం.లకు సామూహిక వినాయకచవితి పూజలు, భక్తసమారాధన

29 శుక్ర - భాద్రపద పూర్ణిమ, ఆశ్రమ ట్రస్ట్ హాస్పిటల్ వార్షికోత్సవం - శ్రీ సద్గురు పాదపూజ

# మనశ్శతకము

(గత సంచిక తరువాయి)

పరశురామపంతుల లింగమూర్తి కవి

(తాత్పర్యము: కుమారి సన్నిధానం కాళీమాత)

**17. వాయు నిరోధనముల నిజ కాయంబులు సిద్దిసేయ గడగిన వారల్**
**మాయాకయికులని లోబాయని రాముని దలంపు పట్టుగ మనసా.**

తాత్పర్యము: శ్వాసను బంధించి ఉండగలగటము మొ॥నవి అనేకములైన కాయమునకు సంబంధించిన సిద్ధులు. అవి మాయలే కనుక వాటిలో బడక అంతరంగమందు శ్రీరాముని సుస్థిరము చేయుము మనసా.

**18. మాయ లిల లక్షలక్షలు, కాయికములు కోటికోట్లు గాన నఖిలములల్**
**మాయా కార్యములని సీతాయుతు భద్రాది వాసు దలపుము మనసా**

తాత్పర్యము: లక్షలు, కోట్లుగా ఉండే అనేకములైన మాయలు, సిద్ధులు భౌతిక ప్రయోజనాలను కూర్చేవి. అటువంటి మాయలలో పడక భద్రాద్రి వాసుడైన సీతాపతిని తలచుకో మనసా.

**19. తమతమ యుక్తులచే నుత్తమ యుక్తులు గడచి యోగాధారణలకు వి**
**భ్రమజెందు జనుల బురుషాధములని భద్రాచలేశు దలపుము మనసా.**

తాత్పర్యము: యోగముల వలన లభించే శక్తులను యుక్తులుగా పబ్బము గడుపుకొను వారు పురుషులలో అథములని ఎరిగి భద్రాచలేశుని స్మరించు మనసా.

**20. నిత్యానిత్య వివేకమసత్యంబని కాయికంబె సత్యంబని యౌ**
**చిత్యోక్తులాడు జనుల ననిత్యులగా జూచి రామునిం గనుమనసా.**

తాత్పర్యము: భౌతిక సుఖములే ముఖ్యమని, నిత్యానిత్య వివేకము అవసరం లేదని వాదించు వారిని అనిత్యులుగా తెలిసి రాముని మదిగొనుము మనసా.

- సశేషం

(గత సంచిక తరువాయి)

# నిరీక్షణ

తమిళ మూలం - శ్రీ ఆర్. సంపత్
తెలుగు అనువాదం - శశికళా దివాకర్

"ఓ కైకేయి! నీవు మీ ఆయనకు ప్రియపత్నివి కదా! కాని నిజమునకు ఆయనకు నీపై ప్రేమ లేదు. నీ సౌభాగ్యాన్ని గురించి నీవు ఊరకనే గొప్పలు చెప్పుకొందువు. వేసవి జలపాతం వంటిది నీ అదృష్టం. దానికి నిలకడ ఉండదు" అని కైకేయిని హెచ్చరించి, పిదప కోపంతో, "ఓ మూఢురాలా! లెమ్ము! ఇంకనూ నిద్రించుచుంటివా!? ఒక ఉపద్రవం వచ్చి నీపై పడబోవుచున్నది. దుఃఖసాగరము నిన్ను ముంచివేయ బోవుచున్నది. నీకుగా నీవు దీనిని ఎలా తెలుసుకోలేక పోవుచున్నావు?" అన్నది మందర కైకేయితో.

"ఏమంటున్నావు మందరా?" అని ప్రశ్నించిన కైకేయివైపు చూసి, "రామునికి రేపు పట్టాభిషేకమొనర్చుచున్నాడట నీ భర్త. నీ కుమారుడైన భరతుని కేకయ దేశమునకు పంపివేసినప్పుడే నాకు ఏదో అనుమానం కలిగింది సుమా! నీ భర్త ఒక గొప్ప చతురుడు. ఇకపై నీవు ఏమీ కావు ఆ అయోధ్య మహారాజుకు" అన్నది కైకేయి వృద్ధ చెలికత్తె మందర.

'ఇప్పుడు మందర ఏ ఉపాయం చెప్పబోతుందో వేచి చూద్దాం' అని మనసులో తలచిన కైకేయి ఇలా అన్నది. "అదంతా అట్లుండనిమ్ము. ఇప్పుడు ఆ పట్టాభిషేకమును ఎలా నివారించాలో చెప్పు."

"గతమున నీకు నీయొక్క భర్త ఒకమారు శంభరాసురునితో పోరు జరిగిన సమయమున నీవు రథమును నడిపించిన తీరుకు మెచ్చి రెండు వరములనిచ్చాడు కదా? అది నీకు జ్ఞాపకముందా!?"

"ఊఁ...."

"ఇప్పుడు ఆ వరములను ఉపయోగించుకుని భరతునికి పట్టాభిషేకము గావించవలెననియు, రాముడు దీర్ఘకాలము అరణ్యవాసము గావించవలయుననియు నీ భర్తను అడుగు..."

కైకేయి మందర మనసులో ఉన్న భావమును గ్రహించింది... 'ఇది నా మదికి తట్టనేలేదే! ఏదేమైనా మందర మందరే! రాముని కాపాడుటకు ఎంత సులభమైన ఉపాయమిది...కానీ...భరతుని

ప్రాణమునకు అపాయముకదా' యని తలచింది. పిదప 'భరతుడు ఒక్క రోజుకు కూడా పట్టాభిషేకమొనరించుకొనుటకు అంగీకరించడు...' అని మదిలో తలచి, తనను తానే సమాధాన పరచుకుంది.

తరువాత తన మందిరములోనికి అరుదెంచిన దశరథునికి, ఆ రెండు వరములను తెలియపరచి, ఆతనిని మూర్ఛకు గురిచేసింది. మూర్ఛనుండి తేరుకొనిన పిదప దశరథుడు పలు విధములుగ ఆమెను బ్రతిమలాడి చూసాడు. కానీ ఏం లాభం? కైకేయికి రాబోవు ఆపదనుండి రాముని ఎలాగైనా కాపాడాలన్న తపన దహించివేస్తుంటే, ఆమె ఎలా ఆతని మాటలకు కరిగిపోతుంది? మనసును రాయి చేసుకుని రాముడ్ని ఎదునాల్గు వత్సరములు అరణ్యవాసమునకు పంపివేయవలయునను విషయమందు ధృడంగా ఉండి, 'లేకుంటే ప్రాణత్యాగం చేస్తాను' అన్నదామె. ఆ మాట వినిన దశరథుడు మరల మూర్ఛబోయాడు.

మంత్రి సుమంత్రుడు పట్టాభిషేక ఉత్సవమునకు దశరథుని గైకొనబోవ కైకేయి భవనమునకు వచ్చాడు. మహారాజు స్థితిని గాంచి, తీవ్ర వ్యధకు గురైన మంత్రిని జూచి, ఆమె "రాముని వెనువెంటనే నా మందిరమునకు తీసుకుని రండి"యని ఆజ్ఞాపించింది. రాముడు వచ్చిన వెంటనే తాను దశరథుని వద్ద పొందిన రెండు వరములను గురించి తెలియజేసి.

**పురాదైవ అసురే యుద్ధే పిత్రా తే మమ రాఘవ।**

**తత్ర మే యాచిత: రాజా భరతస్య అభిషేచనం।**

**గమనం దండక అరణ్యే తవ చ అద్య ఏవ రాఘవ॥**

"ఓ రాఘువా! గతమున సురులకు, అసురులకు మధ్య సంభవించిన యుద్ధమందు, శూలంబులచే పొడవబడుచుండు మీ తండ్రిగారిని నేను అడ్డుకుని ఆతడ్ని కాపాడాను. దానికి సంతషించిన ఆతడు నాకు రెండు వరములనొసగాడు. ఆ వరములను నేను కోరిన సమయమున తీర్చెదనన్నారు. "ఆ వరముల ననుసరించి, ప్రస్తుత పరిస్థితుల్లో భరతుడికి పట్టాభిషేకము గావించమనియు, నిన్ను పధ్నాలుగేళ్ల వనవాస నిమిత్తమై ఈ దినముననే దండకారణ్యము పంపవలయునని ఆతడ్ని కోరాను" అన్నది కైకేయి.

- సశేషం

# కర్మయోగ రహస్యం

సేకరణ- యమ్. జానకిరామ శాస్త్రి

**మత్కర్మకృ న్మత్పరమో మద్భక్త సంగవర్జితః।**
**నిర్వైర స్సర్వభూతేషు య స్స మామేతి పాణ్డవ!॥".**

- శ్రీ భగవద్గీత 11/55

"అర్జునా! తన ధర్మములను నా యారాధన బుద్ధితో చేయువాడును, నేనే ప్రధానోద్దేశముగా గలవాడును, పరమ ప్రీతితో నన్నే ధ్యానించువాడును, నాకంటే వేరైన వస్తువులతో తనకు సంబంధము లేనివాడును, సకల ప్రాణులయందును విరోధము లేని వాడును, ఎవడో అతడు నన్ను పొందుచున్నాడు."

భగవానుడు అర్జునునకు జ్ఞాన నేత్రమును ప్రసాదించి తన విశ్వ రూపమును చూపించి , పిదప ఉపసంహరించుకుని, అర్జునునితో, ఈ నా విశ్వరూపమును అనన్యభక్తి చేతనే తెలిసికొనగలడు" అని తెలిపెను. మానవ జీవితం పని(కర్మ)చేయడం కోసం ఏర్పడినది. ఒక వ్యక్తికి ఒక ఊళ్ళో ఉద్యోగం వస్తే, ఆ ఉద్యోగం ఉన్నంతవరకూ, ఆ ఊరిలో ఆ ఉద్యోగకృత్యమేదో దానిని నెరవేరుస్తూనే ఉండాలి. అలానే మానవ శరీరంలోకి రావడానికి లక్ష్యం ఈ శరీరాన్ని వినియోగిస్తూ, ఇచ్చిన వాడివైపు ప్రయాణం కొనసాగించడం.

అనేక జన్మలనుండి తెచ్చి పెట్టుకున్న కర్మల భారాన్ని తగ్గించు కోవడానికి మానవదేహం అన్నిటికంటే ఉత్తమమైన సాధనమని భగవంతుడు జీవుడికి ఈ శరీరాన్ని లభించేలా చేశాడు. అయితే ఈ జీవుడు తన ప్రవృత్తి వల్ల, కర్మలను తొలగించుకోవచ్చు, కర్మలను పెంచుకోవచ్చు కూడ. శరణాగత భావంతో కర్మలు చేస్తే వాటి ఫలితం నీకు అంటదు సరికదా, గతంలో ఉన్న ప్రారబ్ధ కర్మనంతటినీ భస్మంచేసి పారేస్తుంది. దూది బోలెడంత ఉన్నా ఓ చిన్న నిప్పుకణం దానిలో వేస్తే అంత దూదిని అదెలా భస్మం చేయగలదో, అలానే చేయవలసిన కర్మలను మనం సరిగా చేస్తే అది ఎన్నెన్నో జన్మలనుంచి పేరుకుపోయి వున్న పాపరాశినంతటినీ భస్మం చేసి పారేస్తుంది.. కాబట్టి నువ్వు చేయవలసినదల్లా భగవన్నామాన్ని మనో మందిరంలో నింపుకుని కర్మలనాచరించాలి.

మొదటి శ్వాసనుంచి తుదిశ్వాస దాకా మానవుడు కర్మ చేస్తూనే ఉంటాడు. నీవు ఇక్కడకు వచ్చినది కేవలం కర్మాచరణ కోసమే. మానవ శరీరమే జీవుడికి ఒక ఉద్యోగం. ఇందులో మొదటి శ్వాసనుంచి తుదిశ్వాస దాకా ఉద్యోగపు సమయం. కనుక ఉద్యోగ సమయంలో ఇతర ప్రవృత్తులు పనికిరావు. ఫలాశ తగదు. పని (కర్మ) చేయక తప్పదు. పని మానడం తగదు.

భగవంతుని ప్రీతి కోసం చేసే పనిని "సేవ" లేక "కైంకర్యము" అని అంటారు.

**"మత్కర్మ కృత్"** - "నీవు ఏపని చేసినా నా పనిగా చేయి!" దానములు చేయి, ధర్మములు చేయి, యాగములు చేయి, నా సేవ అనుకుంటూ చేయి. నీవు చేసే ఏపనైనా నా సేవగా చేయి. అది నీకు బంధకం కాకుండా నేను చూస్తాను" అంటున్నాడు భగవానుడు.

రెండవది **"మత్పరమః"** "నీవు ఏది చేసినా అది చెందేది నాకు అని గుర్తించు. నాకంటే మించి మరొకరు ఎవరూ ఫలితాన్ని ఇవ్వ గలిగినవాడు లేడు."

**"సంగవర్జితః మద్భక్తః"** "నా యందు భక్తితో ఇతరమైన వాటియందు అనాసక్తుడవై నాతోనే సంగము కలిగియుండుము."

**"నిర్వైర సర్వ భూతేషు"** "లోకంలో దేనియందూ వీడికి వైరం ఉండదు. లోకంలో అన్నిటి వెనుక ఉండి నడిపించే తత్త్వం పరమాత్మ అయినపుడు, ఒకడు మిత్రుడు, ఒకడు శత్రువు అనే ప్రశ్న ఎక్కడ ఉంటుంది? నిజమైన జ్ఞానం కల వ్యక్తికి ఈ దృష్టి ఏర్పడుతుంది అన్నింటా భగవంతుణ్ణి చూస్తాడు. అలాంటి వాడు నా దివ్యమైన సాయుజ్యాన్ని పొందగలుగుతాడు."

మనం మన పనులు భగవత్పరం చేద్దాం, సంగం భగవంతుని యందు ఉంచుకుందాం, ఆ భగవదనుగ్రహాన్ని మనం మన వారందరికీ పంచుదాం! మాధవ సేవగా "సర్వప్రాణి సేవ" చేయగలిగే యోగ్యత మనకి మరింతగా ప్రసాదించమని కోరుదాం! మానవ సేవే మాధవ సేవగా చేద్దాం! మాధవ అనుగ్రహాన్ని పొందే ప్రయత్నం చేద్దాం!

# విభూతి మహిమ

సేకరణ - బొంబాయి కృష్ణారావు

దుర్వాస మహర్షి నిత్యమూ పరమశివుని మనస్సులో ధ్యానించి, విభూతి ధరించి, నిత్యానుష్టానాలను ఆరంభించేవారు. ఒకనాడు వుదయాన్నే విభూతి ధరించి, పితృలోకానికి బయలుదేరారు. మార్గమధ్యంలో హఠాత్తుగా ఒక బావి కనిపించింది. గతంలో ఎన్నడూ ఆ మార్గంలో ఆయన ఆ బావిని చూడలేదు. అందుకని ఉత్కంఠతో ఆ బావిలో ఏమి వున్నదా అని తొంగి చూశారు మహర్షి. ఆ బావిలో పాపాత్ములు చాలామంది బంధించబడి వున్నారు. ఈ లోకంలో పాపాలు చేసిన వారందరూ ఆ నరక కూపంలో త్రోసివేయబడి వున్నారు. విషయం గ్రహించిన దుర్వాస మహర్షి తన మానాన తాను పయనం కొనసాగించారు.

ఇంతలో ఒక గొప్ప ఆశ్చర్యకరమైన విషయం జరిగింది. దుర్వాసమహర్షి అలా తొంగి బావిలోకి చూడగానే ఆ నరక కూపం స్వర్గ ధామంగా మారింది. ఆ కూపంలో ఆత్మలకు బాధలు కలిగించిన విష జంతువులు, సర్పాలు సుగంధభరితమైన సుమమాలలుగా మారిపోయాయి! సలసల మరిగే నీరు సుగంధ పన్నీరుగా మారిపోయింది! తుఫానులాగా వీచిన ప్రచండ గాలులు పిల్ల తెమ్మెరలుగా మారిపోయాయి! ఆ దుర్గంధభరితమైన కూపం కాస్తా సుగంధంగా మారిపోయింది! ఇన్ని రోజులూ యమ యాతనలు పడిన ఆత్మలన్నీ మోక్షాన్ని పొందాయి!!

ఈ విపరీత పరిణామాలు అన్నీ చూసి, ఆ నరక కూపంలో ఆత్మలను హింసిస్తున్న యమకింకరులు భయపడి యమధర్మరాజు వద్దకు వెళ్ళి మొరపెట్టుకున్నారు. నరకకూపం స్వర్గంగా ఎలా మారిందో తెలియని యముడు వేగంగా వచ్చి ఆ కూపాన్ని చూశాడు. స్వర్గం నుండి ఇంద్రుడు కూడా వచ్చి చూసి, ఎలా జరిగిందో తెలియక విస్మయం చెందాడు. ఆశ్చర్యంతో తలమునకలైన యమదేవేంద్రులు ఇద్దరూ కలసి కంగారుగా కారణం అడిగి తెలుసుకోవడానికి కైలాసంలోని పరమేశ్వరుని వద్దకు వెళ్ళారు.

**(తరువాయి భాగము 42వ పేజీలో ...............................)**

# గురువు వెంట వుంటే

- రేఖ

(గత సంచిక తరువాయి)

శ్రీ మాతాజీవారు తమ బోధను కొనసాగిస్తూ మరొక మహాభక్తుడు రామదాసును గూర్చి కూడా చెప్పారు. రామదాసువారు, వారి సతీమణి భక్త సమారాధనకు, వారి గృహానికి వేంచేసే కొద్ది సమయం ముందు వారి కొడుకు గంజిగుంటలో పడి మరణిస్తాడు. కానీ, ఆ దంపతులు ఇద్దరూ ఆ దుఃఖాన్ని దిగమ్రింగుకుని, భక్త సమారాధన ఆగిపోకూడదని యథావిధిగా కార్యక్రమాన్ని ముగించారు. భిక్షకు వచ్చిన మహాత్ములంతా వారి బిడ్డ ఏడని ప్రశ్నిస్తే వారేమీ సమాధానం చెప్పలేక మౌనంగా వుండిపోయారు. వారే మళ్ళీ మళ్ళీ అడిగి పిలిచారు. వారు పిలిచేసరికి ఆ పసివాడు ప్రాణాలతో లేచి వచ్చాడు. భక్తితో సాధించలేనిది ఏమున్నది? ఆ భక్తులిద్దరూ 'అదేమిటి ఇంత భక్తిగా ఆ రాముడిని కొలిచామే! ఇలా జరిగినదేమి'టని నిందించలేదు. భక్తి యొక్క పరాకాష్ఠ జ్ఞానమన్నట్లుగా వారు వారి మనస్సుకి ఇలా చెప్పుకున్నారు 'ఆ బిడ్డకు కర్మ తీరిపోయింది. ఎప్పటికైనా అందరం ఈ శరీరం విడిచిపెట్టి వెళ్ళవలసిన వారమే కదా' అని సమాధానపడ్డారు. భగవంతుడు తన నిజభక్తునికి ఈ విధంగా పరీక్ష పెట్టి దానిలో ఆ భక్తుడు ఉత్తీర్ణుడు అయ్యేటట్లు చేసి, భక్తులలో అగ్రగణ్యుడిగా నిలబెట్టాడు.

'భగవంతుడికి గుడిలోనే వుంటే తోచదు. ఆయన మన మాటల్లో, చేతల్లో, ఆలోచనల్లో, మన అందరి హృదయాలలో వుంటాడు' అని శ్రీమాతాజీ నొక్కి వక్కాణించారు. 'ఒక లైట్ వంక కొంచెం తీక్షణ్ణంగా చూసి, మళ్ళీ తలతిప్పి ప్రపంచం వైపు చూస్తేనే కళ్ళు బైర్లు కమ్మి కాసేపు ఏమీ కనిపించదే, మరి తనని తాను గుర్తిస్తే, ఆ ప్రకాశాన్ని దర్శిస్తే ఇంక తనువు గుర్తుంటుందా? తనలోనూ, వెలుపలా, సర్వత్రా ఆ భగంతుని రూపమే దర్శిస్తాడు' అని చెబుతూ శ్రీరామదాసువారి కీర్తనలో ఒక చరణం పాడారు. **అంతా రామమయం ఈ జగమంతా రామమయం అంతరంగమున ఆత్మారాముడు అనంతరూపమున వింతలు సలుపగ ॥అంతా॥**

నీటిలో ఒక జనరేటర్ పెట్టి ఎంతో వేగంగా త్రిప్పితే విద్యుచ్ఛక్తి పుడుతుంది. అది ఎక్కడ అవసరమైతే అంటే ఇళ్ళకి, ఫ్యాక్టరీలకి రాగి

తీగెల ద్వారా సరఫరా చేస్తారు. అయితే అన్ని పరికరాలు, పనిముట్లు పని చేయడానికి పంపించే కరెంట్ అవి వేరు వేరు చోట్ల వున్నప్పటికీ వీటన్నింటినీ పనిచేసేలా చేసేది ఒకే కరెంట్ అది భిన్నంగా లేదు.

మన ఇష్టదైవమునందు దృష్టిని నిలిపి మనసుని ఏకాగ్రత చేయగలిగితే, ఎలా అయితే విద్యుచ్ఛక్తి నీళ్ల లోనుంచి ఉత్పన్నమయి ఏ ఉపాధికి అందిస్తే అది పనిచేసేటట్లు చేస్తుందో, అదే విధంగా మనలో ఆ భగవచ్ఛక్తి ఒక స్పందన కలిగించి, మనకి ఆ సత్య వస్తువుని అనుభవింపజేస్తోంది. సత్యశోధనలో సత్యంతో సమాగమం చేయగలిగితే, భగవత్ సన్నిధిలో సత్యం దర్శించగలుగుతాం. సత్యం ఎప్పుడూ మారదు. ధర్మం మారవచ్చు.

**సత్సంగత్వే నిస్సంగత్వం। నిస్సంగత్వే నిర్మోహత్వం। నిర్మోహత్వే నిశ్చల తత్వం। నిశ్చలతత్వే జీవన్ముక్తిః ॥** ఈ శ్లోకం శ్రీ శంకర భగవత్పాదాచార్యులవారి భజగోవింద శ్లోకాలలో ఒకటి. - సత్సంగం సత్యంతో, సత్పురుషుల సాంగత్యంతో నిస్సంగత్వం ఏర్పడుతుంది. తద్వారా మోహాన్ని తొలగిస్తుంది. త్యాగగుణం అలవడుతుంది. మనని జీవన్ముక్త స్థితికి తీసుకు వెడుతుంది. మన మనస్సుని ఎందులో ఊరవేస్తే, అంటే చుట్టూ వుండే వాతావరణాన్నిబట్టి, ఆ విధంగా మారుతుంది.

సత్సంగం యొక్క విలువ తెలిస్తే దానిని విడిచిపెట్టం. సత్సంగం బంధాలను తొలగిస్తుంది. దీనికి మనం కర్తలము కాము. ఈ విషయమే గీతలో అర్జునుడికి శ్రీకృష్ణ పరమాత్మ బోధించాడు 'నీవు కాదు చంపేది, వాడెప్పుడో చంపబడ్డాడు' అని. ఎంతో విలువైన బోధని అందించి, అర్జునుడికి వున్న సంశయాలన్నీ తీర్చివేసి విజయం సాధించిపెట్టాడు పార్థసారథియై. పరమాత్మను ఆశ్రయించి వుంటే, ఏ లోటూ వుండదు.

**తక్కువేమి మనకూ రాముండొక్కడుండు వరకూ**

**ప్రక్కతోడుగా భగవంతుడు మన చక్రధారియై చెంతన వుండగ ॥తక్కువేమి॥**

రాముడు మహారాజు వంశంలోని వాడైనా, వశిష్ఠాశ్రమంలో గురుదేవుని ఆశ్రయించి, ఆశ్రమసేవ చేసుకుంటూ ఎంతో క్రమశిక్షణతో విద్యని అభ్యసించాడు. ఆశ్రమం శుభ్రం చేయడం, మొక్కలపని వంటి సేవలు చేయడం ద్వారా జీవితంలో రాబోయే కష్టాలను ఎదుర్కొనేటట్లు చేస్తుందని గురుకులవాసం చేశాడు. ఇటువంటి సేవల ద్వారా నమ్రతా భావం, తితిక్షవంటి సద్గుణాలు పెంపొందుతాయి.

గురుకుల వాసంలో తాను నిద్రపోకుండా తోటి పిల్లలకి నిద్రరాక వారి తల్లులు జ్ఞప్తికివచ్చి బెంగ పెట్టుకుంటే వారందరికీ తల్లియై జోలపాడతాడు రాముడు. సాక్షాత్ శ్రీమన్నారాయణుడు రాముడు. సీతమ్మ జగన్మాత. శ్రీమాతాజీవారు ఈ సందర్భంలో సీతారాములు శ్రీగురుదేవుల రెండు పాదములుగా అనుభూతిని పొందారని చెప్పారు.

నేనున్నాను అంటే పరమాత్మ తత్వం వుంది. ఈ మేను నేను కాదు. ఉన్నది అంటే అది పరమాత్మ ఉనికి ఒక్కటే. ఈ విషయాలన్నీ సత్యగురుదేవుని ఆశ్రయిస్తేనే తెలుస్తాయి. 'విశ్వసించు, తరించు' అని గురుదేవుల ఉవాచ. పాండవులకు ఎన్ని కష్టాలు వచ్చినా, వారికి సాక్షాత్తు భగవంతుడు కొండంత అండ వుండబట్టే, ఆ కష్టాలన్నీ అవలీలగా దాటగలిగారు. వారు ఆయన సన్నిధిలోనే వున్నారు.

పరమాత్మ సన్నిధి మన పెన్నిధి. ఆయా రూపాలో వుండే తత్వాన్ని గుర్తింపజేసే పురుషోత్తముడు భగవంతుడు (రాముడు). ఆయన ఎంత అనంతమో అంత సూక్ష్మం. స్వామివారి లీలా కళ్యాణం, అభిషేకం మనని మురిపించడం కోసం ప్రసాదించిన మహదవకాశం. అలాగే ఏకత్వాన్ని మనం సిద్ధింప జేసుకోవాలని, హరిహరులకి భేదం లేదు అని మనకి చూపించడానికా అన్నట్లుగా శివాలయ ప్రాంగణంలో శ్రీరాముని కళ్యాణం, అభిషేకం జరగడం వారిరువురి అభిన్నత్వాన్ని సూచిస్తోంది అని అంటూ శ్రీమాతాజీవారు తమ ఆశీస్సులను అందరికీ అందజేస్తూ సభ ముగించారు.

ఈ విధంగా శ్రీమాతాజీవారు భక్తి, భక్తుల చరిత్ర, భక్తుడికి, సాధకుడికి వుండవలసిన లక్షణాలు వీటన్నిటినీ అనుభవ పూర్వకంగా భగవంతుడి లీలాకళ్యాణం, అభిషేకం తద్వారా తత్వబోధని అందించడానికి, భక్తి యొక్క పరాకాష్ఠ జ్ఞానం అని దృఢ పరచడానికి మమ్మల్ని వారితో తీసుకువెళ్ళారు అని అనిపించింది. **గురువు వెంట వుంటేనే** ఈ విషయాలన్నీ తెలిశాయి. గురుదేవులకి శతకోటి నమస్కారములు!

# సమర్థ సద్గురునాథుని దివ్య చరిత్ర

## శ్రీ మావులేటి ఈశ్వరరాజుగారితో శ్రీబాబు

- కీ.శే. విజయేశ్వరానంద ప్రసాద్

మహాత్ములెవరు విచ్చేసినా, శ్రీ బాబు వారితో ఎంతో ఆత్మీయంగాను, వినమ్ర భావంతోను సంభాషించే వారు. సకల ఆశ్రమ మర్యాదలతోను వారిని సంభావించే వారు. అప్పటికి శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమం ఏర్పడ లేదు. అయినా శ్రీ బాబు పాండుగారింట్లోనే తమ భక్తులచేత ఆ మహాత్ములిరువురికి పాద ప్రక్షాళన చేయించి, గంధ పుష్పాదులతో సమర్చింపజేసి, పాదపూజ చేయించారు. "ఏ మహాత్ముని దర్శించినా వారిలో



తమ గురుస్వరూపమునే దర్శించ గలిగినవాడే నిజమైన గురుభక్తుడు. అతనికి సర్వే సర్వత్ర అన్ని రూపములలోను తన గురుదేవుని దర్శించ గలిగే సత్య భావన సిద్ధిస్తుంది" అని భక్తులతో చెప్పారు. అనంతరం పాండుగారు సమర్పించిన భిక్షను ఆ ముగ్గురు మహాత్ములు స్వీకరించారు. అదొక మహత్తర సన్నివేశము.

ఒక సంవత్సరం మాఘపూర్ణిమకు జరిగే శ్రీ సద్గురు పాదపూజ సందర్భంగా శ్రీబాబు గుండుగొలనులో 'మేడబాబు'గారింటికి విచ్చేశారు. అటువంటి పర్వసమయాలలో స్వామికి అభ్యంగనస్నానము చేయించే భాగ్యం భక్తులకు అరుదుగా లభించేది.

పూజ జరిగే వేకువజామునే యీశ్వరరాజుగారు శ్రీబాబుకు అభ్యంగనస్నానం చేయించవలెననే అభిలాషతో సోదరభక్తులు తారకంగారిని వెంట బెట్టుకుని మేడబాబుగారింటికి వెళ్ళారు. శ్రీబాబు స్నాన సమయంలో వారిని పిలిచి, నలుగు పెట్టించుకుంటూ చక్కని బోధను అందించారు.

"అజ్ఞానమనే జిడ్డు, యీ నూనె జిడ్డు కంటె గొప్పది. నూనె జిడ్డు శరీరానికి మాత్రమే పడుతుంది. సున్నిపిండితో నలుగు పెడితే,

అది నూనెతో బాటు శరీరానికి పట్టిన మకిలినంతటిని పోగు జేసుకొని నలుగుపిండిగా వస్తుంది. అప్పుడు కుంకుడురసంతో రుద్దితే మలినమంతా పోయి శరీరం శుభ్రపడుతుంది. కాని అజ్ఞానమనే జిడ్డు మనస్సుకు పట్టి ఉంటుంది. దానిని వదిలించటం కష్టము. దానిని 'విచారణ' అనే సున్నిపిండితో బాగా నలుగు పెడితే, అది మనస్సుకు పట్టిన మకిలినంతటిని (మలిన భావములన్నిటిని) వేరు చేస్తుంది. దానిని వైరాగ్యమనే కుంకుడురసంతో రుద్దితే, ఆ మలినమంతటిని తొలగించి, మనస్సును శుద్ధమనస్సుగా మారుస్తుంది. అది మోక్ష కారణమవుతుంది. **'మనయేవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయో: బంధాయ విషయాసక్తం। మోక్ష్యైనిర్విషయం మన:'** అని అమృతబిందుపనిషత్తు చెబుతున్నది. మీరు మీ మనస్సులకు పట్టిన మలినమంతటిని అలా వదిలించుకొని శుద్ధమనస్సులుగా మార్చుకోగలిగినప్పుడే, నాకు చేసిన యీ సేవ సార్థకమవుతుంది'' అని చెప్పారు.

ఒకసారి యీశ్వరరాజుగారి రెండవ కుమారుడు మధుకు తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది. ఆ సమయంలో ఈశ్వరరాజుగారు యింట్లో లేరు. డాక్టర్లు అది అపెండిసైటిస్ అని నిశ్చయించి ఆపరేషన్‌కు అన్నీ సిద్ధం చేసుకున్నారు. సరిగా ఆ సమయానికి శ్రీబాబు అక్కడకు వచ్చి డాక్టరుతో "ఇప్పుడు ఆపరేషన్ చెయ్యవద్దు. యితని ప్రాణానికేమీ ముప్పులేదని నేను హామీ యిస్తున్నాను. అయిదేళ్ళ తరువాత యితనికి యిదే ఆపరేషన్ మీరే చేయవలసివస్తుంది. అప్పుడు చేయండి. అది విజయవంతమౌతుంది'' అని చెప్పి వెళ్ళిపోయారు.

- సశేషం

విష్ణు  కథలు

(గత సంచిక తరువాయి) -రమణ ప్రసాద్

# సమర్థ రామదాసు

కళ్యాణ్ "మీరు నిశ్చింతగా వుండండి. నేను కావిడితో నీళ్ళు తెస్తాను" అన్నాడు. ఆరోజున రెండు గుండిగల నీళ్ళు తెచ్చేసరికి సూర్యుడు నడినెత్తికి వచ్చాడు. ఆ మధ్యాహ్నం ఎండలో రొప్పుతూ చెమటలు కక్కుతూ వచ్చే కళ్యాణ్‌ను చూచి సమర్థుల మనస్సు చివుక్కుమంది. ఇంత కష్టపడేవారికి మంచి భోజన సదుపాయం ఉండాలని వంట అధికారిని పిలిచి ఇతనికి అరగంప నానవేసిన శనగలు, శేరున్నర బెల్లం, పావుశేరు ఆవునెయ్యి, తినగలిగినన్ని రొట్టెలు పెట్టాలి" అని ఆజ్ఞ జారీ చేశారు.

శిష్యుల పట్ల సమర్థులకు ఇంత పక్షపాతమా? మనకు రొట్టెలు, వీడికి పిండి వంటలూ, నేతి గారెలూనా? అని అసూయపడ్డారు శిష్యులు. వీడు శరీర శ్రమ తప్ప మనం చేసే జపాలు, ధ్యానాలు చేయగలడా? దాస్‌బోధ పారాయణ పూర్తి చేయగలడా? అని వాపోయారు.

ఒకరోజు సమర్థులు "శివబా! సద్గురు పరిపూర్ణుడు అన్న వాక్యానికి దాస్‌భోధలో తర్వాత పంక్తి ఏది? అని అడిగారు. నాకు గుర్తు రావటం లేదు అని సిగ్గుపడ్డాడు శివాజీ. వెంటనే 1111 సార్లు దాస్‌బోధను పారాయణ చేశానని చెప్తున్న శిష్యుణ్ణి అడిగారు. "నోట్లో ఆడుతోంది స్వామీ బయటకు రావటం లేదు" అన్నాడు. ఇంకొక శిష్యుడు మాట మారుస్తూ, "స్వామీ! ఆ శ్లోకం మాట అటు వుంచండి. మీరు సతారాలో ఈ శ్లోకానికి చేసిన వ్యాఖ్యానానికి శ్రోతలు ఎంత ముగ్ధులైయ్యారో!" అన్నాడు తెలివిగా. సమర్థులు, "నేను అడిగిందేమిటి? నువ్వు చెప్పేది ఏమిటి?" అని కోప్పడి, "సరే మీలో ఎవరైనా చెప్పండి ఆ శ్లోకం ఏ దశకమో" అన్నారు. అందరూ మౌనం వహించారు. "స్వామీ కళ్యాణ్‌ని అడుగుతారా?" అన్నాడొక శిష్యుడు. "వాడి బొంద వాడేం చెబుతాడు? వాడు పారాయణ చేసింది

ఎక్కడ? నీళ్ళు తేవటం, ఎద్దులా మెక్కటం తప్ప, వాడేంచెప్పగలడు?" అని 'కళ్యాణ్!' అని గంభీరంగా పిలిచారు. సమర్థుల పిలుపు చెవిన పడగానే గదిని ఆవు పేడతో అలుకుతున్న కళ్యాణ్ ఆ పేడ చేతులతో వచ్చాడు. వాడిని చూడగానే అసహ్యంగా, "ఛీ!ఛీ! ఈ వెధవకు బుద్ధి ఎప్పుడు వస్తుందో? నిండు సభలో రాజుగారు, గురుదేవులు, శిష్యులందరూ ఉండగా అలా పేడచేతులతో వచ్చెయ్యటమేనా? వెళ్ళి చేతులు కడుక్కొనిరా" అన్నారు. కళ్యాణ్ చేతులు కడుక్కొని వచ్చాక "సరే సద్గురు పరిపూర్ణుడు.... అన్న పంక్తి తర్వాత పంక్తి ఏమిటి? ఆ శ్లోక సంఖ్య, ఏ సమాసమో చెప్పగలవా?" అన్నారు.

- సశేషం

---

(విభూతి మహిమ తరువాయి భాగం 35వ పేజీ నుండి..................)

తికాలజ్ఞుడైన ఈశ్వరునికి నరకం స్వర్గంగా ఎందుకు మారిందో కారణం తెలియకుండా వుంటుందా? "పరమ శివభక్తుడైన దుర్వాస మహర్షి శాస్త్రాన్ని అనుసరించి సదా నన్ను పూజించేవాడు. ఆయన అనుకోకుండా ఆ నరకకూపాన్ని తొంగి చూడటం వలన ఆయన నుదుటిన వున్న విభూతిలోని ఒక్క కణం ఆ నూతిలో పడింది. ఆ విభూతి కణం వలన ఆ నరకకూపం స్వర్గధామంగా మారింది" అని సదాశివుడు వారికి తెలిపాడు.

దుర్వాస మహర్షి నిత్యము ఉంగరపు వ్రేలు, మధ్యవ్రేలు, చూపుడు వ్రేలు ఈ మూడు వ్రేళ్ళను కలిపి 'ఓం'కార మంత్రాన్ని జపిస్తూ (అకార ఉకార మకార) నుదుటన విభూతిని ధరించడం నియమంగా కల సదాచార సంపన్నుడు. ఈ విధంగా నిష్టగా ధరించే విభూతి మహామహిమాన్వితమైనది అని మనకు ఈ కథ తెలియజేస్తోంది.

---

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - PALURI SIVA RAMA KALI PRASAD

# శ్రీ మాతాజీ వారి అమెరికా పర్యటన దృశ్యములు



ఎడిసన్ లో
శ్రీ వారణాసి
కాళీప్రసాదుగారి
గృహమున

ప్రార్థన





ఎడిసన్‌లో
శ్రీ శివ విష్ణు
టెంపుల్ నందు
సత్సంగము

శ్రీ శివ విష్ణు టెంపుల్
కమిటీ వారిచే
శ్రీ మాతాజీవారికి
సత్కారము



REGD. NEWS MAGAZINE PERIODICAL
Posted on 5th and 6th of every month.

RNI No. : 37804/81
Postal Regd. No. : GTR/27/2021-2023

## శ్రీ మాతాజీ వారి అమెరికా పర్యటన దృశ్యములు



మిషిగన్ లో
శ్రీ గరికిపాటి
విజయబాబు గారి
గృహమున



ర్యాలీ లో
శ్రీకాంత్ గారి
గృహమున



ఎపెక్స్ లో
శ్రీ శ్రీమాన్ గారి
గృహమున

If undelivered please return to
SAMARDHA SADGURU
Sri Kali Gardens Ashramam - 522 506.
Guntur Dist., A.P.